News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :115 | ఖమ్మం | బుధవారం, జూన్ 11, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ప్రభుత్వ భూమికి రక్షణ ఏది?

## కబ్జాకు గురి అవుతున్న సర్వే.నెం.లోని 652 భూమి

- దేవుని పేరుతో కొందరు ప్రభుత్వ భూమిని కబ్జాకి యత్నిస్తుండగా
- వ్యవసాయ భూమికి పక్కన్నే ఉందని కబ్జా చేస్తున్న కొందరు
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు



వివరాలు 2లో..



ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేసినా ఉపేక్షించేది లేదు,త్వరలో 652 సర్వే నెంబరు భూమిపై సమగ్ర విచారణ జరిపి అట్టి భూమిని స్వాధీనపరచుకుంటాము

వేములపల్లి తహసిల్దార్
ఎన్.హేమలత

## తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం దిల్లీలో తాకట్టు

### సీఎం రేవంత్‌రెడ్డిపై భాజపా ఎంపీ కె.లక్ష్మణ్ ధ్వజం



ఎన్నికల సమయంలో అలవిగాని హామీలిచ్చి అధికారం లోకి వచ్చిన రేవంత్‌రెడ్డి.. వాటి అమలును గాలికొదిలే యడంతో అన్ని వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని భాజపా రాజ్యసభ

వివరాలు 2లో..

## అర్హులందరికీ సదరం ధ్రువీకరణ పత్రాలు

### జారీలో వైద్యులు మానవత చూపాలి: సీతక్క



హైదరాబాద్: రాష్ట్రంలో అర్హులైన దివ్యాంగులందరికీ సదరం ధ్రువీకరణపత్రాలు ఇవ్వాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క సూచించారు. ఎలాంటి వైకల్యం ఉంది, ఎంత శాతం మేర వైకల్యం ఉంది అనే

వివరాలు 2లో..

### ఈ నెల 12న అమరావతిలో

## కూటమి సభ!

- రేపు సుపరిపాలన - స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో ఏపీలో రాష్ట్ర స్థాయి వేడుకలు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్
- అమరావతిలో రేపు సాయంత్రం బహిరంగ సభ
- ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- 175 నియోజకవర్గాల్లో కూటమి నేతల ఆధ్వర్యంలో నిర్వహించనున్న విజయోత్సవ ర్యాలీలు



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ నెల 12వ తేదీన (రేపు) అమరావతిలో బహిరంగ సభను నిర్వహించనున్నారు. 'సుపరిపాలన – స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో జూన్ 12న రాష్ట్ర స్థాయి వేడుక నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన

వివరాలు 2లో..

## నేడు జస్టిస్ ఘోష్ కమిషన్ ముందుకు కేసీఆర్

- ఉదయం 11:30 గంటలకు విచారణ ప్రారంభం
- ఆయనతోపాటు పలువురు ముఖ్యనేతలు వెళ్లే అవకాశం

హైదరాబాద్: కాళేశ్వరంపై విచారణ తుది దశకు చేరుకుంటోంది. ఇన్నాళ్లూ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవలే మాజీ మంత్రులనూ విచారించింది. బుధవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయనుంది. బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో ఉదయం 11:30 గంటలకు ఈ విచారణ ప్రారంభంకానుంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సీపేజీ నేపథ్యంలో గత ఏడాది మార్చిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి

వివరాలు 2లో..



### సజ్జలకు నోటీసులు పంపిస్తాం...

## విచారణకు రావాల్సిందే



- సజ్జల రామకృష్ణారెడ్డికి నోటీసులు పంపనున్న ఏపీ మహిళా కమిషన్
- రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో చర్యలు
- మంగళగిరిలో ఛైర్‌పర్సన్‌ను కలిసి ఫిర్యాదు చేసిన అమరావతి మహిళలు
- వైసీపీ నేతలు మానసిక క్షోభకు గురిచేస్తున్నారని ఆవేదన
- ఫిర్యాదు అందకముందే సుమోటోగా స్వీకరించిన మహిళా కమిషన్
- విషయాన్ని జాతీయ మహిళా కమిషన్‌కు నివేదిస్తామన్న ఛైర్‌పర్సన్ శైలజ

వివరాలు 2లో..

## మాన్సూన్ విధుల్లో కీలక మార్పు: జీహెచ్ఎంసీ టీమ్స్ హైడ్రాకు బదిలీ

- హైదరాబాద్‌లో వర్షాకాల అత్యవసర బాధ్యతలు ఇకపై హైడ్రా పర్యవేక్షణలో!
- ప్రభుత్వ ఆదేశాలతో విపత్తు నిర్వహణ మొత్తం ఒకే గొడుగు కిందకు
- జీహెచ్ఎంసీ మాన్సూన్ అత్యవసర బృందాలు హైడ్రాకు బదిలీ
- నగరంలో 300 ప్రాంతాల్లో వరదనీరు నిలుస్తోందని గుర్తింపు

వివరాలు 2లో..



## కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్

- సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్
- అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో అరెస్ట్
- సోమవారం హైదరాబాద్‌లో కొమ్మినేనిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- మంగళగిరి కోర్టులో హాజరుపరిచిన వైనం
- గుంటూరు జిల్లా జైలుకు తరలించిన అధికారులు

:అమరావతి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యల కు సంబంధించిన కేసులో అరెస్టయిన సాక్షి ఛానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు న్యాయస్థానంలో చుక్కెదురైంది. ఆయనకు 14 రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ గుంటూరు జిల్లా మంగళగిరి కోర్టు నేడు ఆదేశాలు జారీ చేసింది.సోమవారం నాడు కొమ్మినేని శ్రీనివాసరావును హైదరాబాద్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఆయనను

వివరాలు 2లో..



## నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

### భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

రైతులను మోసం చేస్తున్న నకిలీ విత్తన కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులు పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చేలా కంపెనీలతో చర్చించి తగిన న్యాయం చేయాలని కోరారు.

వివరాలు 2లో..





## కాకాణి గోవర్ధన్ రెడ్డికి రిమాండ్

- కాకాణికి 14 రోజుల రిమాండ్ విధించిన గుంటూరు సీఐడీ కోర్టు
- ఎమ్మెల్యే సోమిరెడ్డిపై అసభ్య పోస్టులపై మంగళగిరిలో కాకాణిపై కేసు
- పీటీ వారెంట్‌పై ఆయన్ను గుంటూరు కోర్టులో హాజరుపరిచిన సీఐడీ అధికారులు

వివరాలు 2లో..

# ప్రభుత్వ భూమికి రక్షణ ఏది?

## గతంలో స్థానిక జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకు కేటాయించిన భూమిలో అలజడి సృష్టించిన కొంతమంది స్థానికులు

2023లో అప్పటి స్థానిక తహసిల్దార్ టి.వెంకటేశం మండలంలో పని చేస్తున్నటువంటి జర్నలిస్టులకు ఎకరం 20 గుంటల భూమిని ప్రభుత్వపరంగా కేటాయిస్తున్నట్లు జీవో జారీ చేయడంతో అట్టి భూమిని చదును చేసుకుంటున్న జర్నలిస్టులపై కొంతమంది వ్యక్తులు రాజకీయ లబ్ధి కోసం జర్నలిస్టులపై దాడికి ఉసిగొలిపిన పెద్దలు ఈరోజు ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అవుతుంటే స్థానిక నాయకులు, రెవిన్యూ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు

**సీకే న్యూస్ వేములపల్లి:** ఎక్కడ ప్రభుత్వ భూమి కనబడితే అక్కడ కబ్జా చేయడానికి కబ్జాదారులు రెడీగా ఉంటారనడానికి వేములపల్లి శివారు ప్రాంతంలోని నార్కెట్ పల్లి-అద్దంకి హైవే కి ఆనుకుని ఉన్నటువంటి ప్రభుత్వ భూమే(652సర్వే) దీనికి నిదర్శనమని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి వేములపల్లి,బుగ్గబాయ్ గూడెం గ్రామాల రెవిన్యూ మధ్యలో గల 652 సర్వే నెంబర్ భూమి,దాదాపు 15నుండి 20 ఎకరాల వరకు విస్తరించి నల్లని ఏనే రాళ్లతో నిండుకొని ఉన్నది.ఇందులో సగభాగం( మిర్యాలగూడ వెళ్లినప్పుడు కుడివైపున)యాదవుల

ఆరాధ్య దైవమైనటువంటి గంగమ్మ దేవత నిలుచుండడంతో అక్కడే గుడిని ఏర్పరచి కొన్ని సంవత్సరాలుగా యాదవ కులస్తులు పూజలు నిర్వహిస్తున్నారు.గుడి విస్తీర్ణం పోగా మిగిలిన ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి నానా రకాలుగా యత్నిస్తున్నారు బుగ్గవాయిగూడెం గ్రామానికి చెందినటువంటి కొందరు తన వ్యవసాయ భూమి పక్కనే ఉందనే సాకుతో నార్కెట్ పల్లి-అద్దంకి హైవే కి ఆనుకుని ఉన్నటువంటి కొంత మేర వరకు అలాగే వేములపల్లి గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వ భూమిని ఆక్రమణ చేశారని వినికిడి.ఇదిలా ఉండగా బుగ్గభాయ్ గూడానికి చెందినటువంటి కొంతమంది అట్టి ప్రభుత్వ భూమిలో కొన్ని దేవతామూర్తుల విగ్రహాలు పెట్టి దేవుని పేరుతో ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ఎత్తిస్తున్నారని ఇంత జరుగుతున్న వేములపల్లి రెవెన్యూ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని పలువురు స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# ఖర్గే, రాహుల్ గాంధీలతో ఢిల్లీలో సీఎం రేవంత్ మంతనాలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో సమావేశమయ్యారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఇటీవల పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టే వారికి శాఖల కేటాయింపు అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు. కొందరు ప్రస్తుత మంత్రుల శాఖలలో కూడా మార్పులు ఉండవచ్చనే ప్రచారం జరుగుతోంది. దీనిపైనా, ఇతర కీలక అంశాలపైనా ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం.ఈ సమావేశంలో మంత్రివర్గ కూర్పుతో పాటు రాష్ట్రంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలపైనా విస్తృతమైన చర్చలు జరిగాయి. ముఖ్యంగా, రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన అంశాలపై రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ సభలకు సంబంధించిన తేదీలను త్వరగా ఖరారు చేయాలని, వాటికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు.తెలంగాణలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు వంటి అంశాలపై కాంగ్రెస్ అధినాయకత్వం ముఖ్యమంత్రికి పలు సూచనలు చేసింది. ముఖ్యంగా, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను,



పాలనా వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దిశానిర్దేశం చేశారు.

# సజ్జలకు నోటీసులు పంపిస్తాం... విచారణకు రావాల్సిందే

వైసీపీ సీనియర్ నేత, ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. సజ్జల రామకృష్ణారెడ్డికి త్వరలోనే నోటీసులు పంపిస్తామని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ మంగళవారం స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని ఆ నోటీసుల్లో ఆదేశించనున్నట్టు తెలిపారు.మంగళగిరిలోని మహిళా కమిషన్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజను కలిసిన రాజధాని ప్రాంత మహిళలు, సజ్జల వ్యాఖ్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఫిర్యాదు అందజేశారు. వైసీపీ నాయకులకు అమరావతి మహిళలంటే చులకన భావం ఏర్పడిందని వారు వాపోయారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అక్రమ కేసులు బనాయించి తమను తీవ్రంగా వేధించారని, ఇప్పుడు ఎన్నికల్లో ఓటమి అనంతరం ఆ పార్టీ నాయకులు తమను మానసికంగా మరింత క్షోభకు గురిచేస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. రాష్ట్రంలో వైసీపీ కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం కావడానికి రాజధాని మహిళలే కారణమంటూ తమను కించపరిచేలా సజ్జల వ్యాఖ్యానించడం తగదని వారు హితవు పలికారు. ఇటువంటి వ్యాఖ్యలు తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాజధాని మహిళల నుంచి ఫిర్యాదు స్వీకరించిన అనంతరం ఛైర్‌పర్సన్ రాయపాటి

శైలజ మాట్లాడుతూ, ఈ విషయాన్ని జాతీయ మహిళా కమిషన్ కు కూడా వివరిస్తామని తెలిపారు. మహిళల నుంచి అధికారికంగా ఫిర్యాదు అందకముందే, మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ ఈ ఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించిందని, ఈ మేరకు ఇప్పటికే జాతీయ మహిళా కమిషన్‌కు ఒక లేఖ కూడా రాసినట్లు ఆమె పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు మహిళల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం తగదని శైలజ అన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి కమిషన్ ఎదుట హాజరై తన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సి ఉంటుందని ఆమె తేల్చిచెప్పారు.

# నేడు జస్టిస్ ఘోష్ కమిషన్ ముందుకు కేసీఆర్

- మొదటి పేజి తరువాయి

జస్టిస్ పీసీ ఘోష్‌తో ప్రభుత్వం న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి బ్యారేజీల నిర్మాణ ఇంజినీర్లు, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్, సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, నీటిపారుదల, ఆర్థిక శాఖల అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను విచారించడం, వారి నుంచి అఫిడవిట్లు తీసుకొని క్రాస్ ఎగ్జామినేషన్‌ను సైతం పూర్తిచేసింది. ఈ నెల 6న ఆర్థిక శాఖ మాజీ మంత్రి ఈటల రాజేందర్, 9న నీటిపారుదల శాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు విచారణకు హాజరయ్యారు. ఇప్పటివరకు మీడియా, కమిషన్‌లోని ఇంజినీర్ల సమక్షంలోనే విచారణ జరిగింది. నేడు కేసీఆర్ విషయంలో ఇదే పద్ధతిని అనుసరిస్తారా లేక కేవలం కమిషన్ అధికారుల వరకే పరిమితమై ఇన్‌కెమెరా విచారణ, క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తారా అన్నది చూడాల్సి ఉంది.

**పార్టీ నేతల చర్చలు**

కేసీఆర్‌తో భారాస నేతలు మంగళవారం మరోసారి సమావేశమై పలు అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. హరీశ్‌రావుతో కమిషన్ చర్చించిన విషయాలతోపాటు అదనంగా అడిగే అవకాశం ఉన్న అంశాల గురించి కూడా లోతుగా చర్చించినట్లు సమాచారం. బుధవారం కేసీఆర్ వెంట పార్టీ ముఖ్యనాయకులు కూడా రానున్నారు. విచారణ సమయంలో పరిమితంగా కొందరిని అనుమతించే

అవకాశం ఉన్నందున తొమ్మిది మందితో కూడిన జాబితాను ముందుగానే ఇచ్చినట్లు తెలిసింది. ఇందులో హరీశ్‌రావుతోపాటు మధుసూదనాచారి, ప్రశాంత్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పద్మారావుగౌడ్, బండారి లక్ష్మారెడ్డి, మహమూద్ అలీ, ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌లు ఉన్నట్లు వినికిడి.

# ఈ నెల 12న అమరావతిలో కూటమి సభ!

- మొదటి పేజి తరువాయి

కార్యదర్శి కె. విజయానంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, అఖిల భారత సర్వీస్ అధికారులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.ఈ క్రమంలోనే అమరావతి సచివాలయం భవనం వెనుక భాగంలో బహిరంగ సభ వేదికను ఏర్పాటు చేస్తున్నారు. గురువారం సాయంత్రం 5 గంటలకు అమరావతిలో నిర్వహించే ఈ బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొని, ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించనున్నారు.అదే విధంగా, రాబోయే నాలుగేళ్లలో ఎలాంటి కార్యక్రమాలను చేపట్టబోతున్నారు, ప్రణాళికలు, నాలుగేళ్ల పాలన ఏ విధంగా కొనసాగనుంది అనే విషయాలను

ఈ వేదిక ద్వారా తెలియజేసే అవకాశం ఉంది. రాబోయే నాలుగేళ్ల పాలనకు సంబంధించి ఇప్పటికే ముసాయిదాను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. అలాగే రేపు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు, సంబరాలు నిర్వహించేందుకు కూటమి నేతలు సన్నద్ధమయ్యారు.

## మాన్సూన్ విధుల్లో కీలక మార్పు: జీహెచ్ఎంసీ టీమ్స్ హైడ్రాకు బదిలీ

హైదరాబాద్ నగరంలో వర్షాకాలంలో తలెత్తే అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడంలో కీలక మార్పు చోటుచేసుకుంది. ఇకపై ఈ బాధ్యతలను హైడ్రా పర్యవేక్షించనుంది. విపత్తు నిర్వహణకు సంబంధించిన అన్ని కార్యకలాపాలు ఒకే గొడుగు కింద ఉండాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటివరకు సేవలందించిన మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను ఇకపై హైడ్రాకు అప్పగించినట్లు ఆయన మీడియాకు వివరించారు. గతంలో ఈ మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలపై సరైన పర్యవేక్షణ ఉండేది కాదని రంగనాథ్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగర పరిధిలో దాదాపు 300 ప్రాంతాల్లో వర్షం కురిసినప్పుడు వరద నీరు నిలిచిపోతోందని ఆయన తెలిపారు. “చెరువులు, నాలాల్లోకి వరద నీటిని మళ్లించే వ్యవస్థ కూడా గతంలో సమర్థవంతంగా పనిచేయలేదు. ఈ కారణంగా అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యేవి” అని రంగనాథ్ పేర్కొన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు, వరద నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అక్కడ చేపట్టాల్సిన చర్యలపై ఒక ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసినట్లు కమిషనర్ వెల్లడించారు.“ఈ ఏడాది వర్షాకాలంలో నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటాం” అని రంగనాథ్ హామీ ఇచ్చారు. ఈ నూతన విధానంతో వర్షాకాలంలో ఎదురయ్యే సవాళ్లను మరింత సమర్థవంతంగా ఎదుర్కోగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్

- మొదటి పేజి తరువాయి

గుంటూరు జిల్లా మంగళగిరిలోని కోర్టు ముందు హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఉత్తర్వుల అనంతరం కొమ్మినేని శ్రీనివాసరావును తదుపరి చర్యల నిమిత్తం గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.

## కాకాణి గోవర్ధన్ రెడ్డికి రిమాండ్

అక్రమ మైనింగ్ కేసులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి గుంటూరు సీఐడీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

టీడీపీ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలపై మంగళగిరిలో కాకాణిపై సీఐడీ కేసు నమోదు చేసింది. దీంతో పీటీ వారెంట్‌పై ఆయన్ను గుంటూరు కోర్టుకు తీసుకొచ్చారు. కోర్టు రిమాండ్ విధించడంతో కాకాణిని సీఐడీ అధికారులు నెల్లూరు జిల్లా జైలుకు తరలించారు.

కాగా, గతంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి ఫొటోలను మార్ఫింగ్ చేసి ఆయన పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారంటూ కాకాణిపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై మేకల నరేంద్ర అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. పీటీ వారెంట్‌పై కాకాణిని విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకుని నెల్లూరు నుంచి భారీ భద్రత నడుమ మంగళగిరికి తరలించారు. ఈ రోజు గుంటూరులోని కోర్టులో మాజీ మంత్రిని హాజరుపరిచారు.

## అర్హులందరికీ సదరం ధ్రువీకరణ పత్రాలు

- మొదటి పేజి తరువాయి

అంశాన్ని వైద్యులు పక్కాగా గుర్తించి మానవతతో వాటిని జారీ చేయాలన్నారు. హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో సదరం ధ్రువీకరణపత్రాల జారీకి సంబంధించి మంగళవారం వైద్యులకు నిర్వహించిన వర్క్‌షాపులో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, సదరం డైరెక్టర్ సాయి కిశోర్, ఎయిమ్స్, గాంధీ, ఉస్మానియా, నిమ్స్‌లోని పలు విభాగాధిపతులు, వైద్యనిపుణులు హాజరయ్యారు. సీతక్క మాట్లాడుతూ “ఎలాంటి పొరపాట్లు జరగకుండా వైద్యులు ఓర్పు, నేర్పుతో, మానవత్వాన్ని జోడించి వైకల్య పరీక్షలు నిర్వహించాలి. సర్టిఫికెట్లు ఇవ్వకపోతే దివ్యాంగులు నష్టపోతారు” అని మంత్రి అన్నారు.

## నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

- మొదటి పేజి తరువాయి

సీడ్ కంపెనీల అక్రమాలతో మోసపోయిన గద్వాల జిల్లా రైతులు స్థానిక భారాస నేత విజయ్‌కుమార్ కురువ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నందినగర్‌లో మంగళవారం కేటీఆర్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. సీడ్ కంపెనీలు చేసిన మోసంతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆవేదనను విన్న కేటీఆర్.. గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సీడ్ కంపెనీలతో చర్చలు నిర్వహించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.

## తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం దిల్లీలో తాకట్టు

- మొదటి పేజి తరువాయి

సభ్యుడు కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం దిల్లీలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. “18 నెలల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 46 సార్లు దిల్లీకొచ్చారు. ప్రతి చిన్న పనికీ అధిష్ఠానంపై ఆధారపడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దిల్లీలో తాకట్టు పెడుతున్నారు. తెలంగాణ ప్రజలు ఏదైనా సహిస్తారు కానీ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడితే సహించరు. కొత్త మంత్రులకు శాఖలు కూడా కేటాయించుకోలేని స్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... ప్రభుత్వ బండిని ముందుకు తీసుకెళ్లలేకపోతోంది. దీనివల్ల రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయడం లేదు. పింఛన్లు పెంచడం లేదు. డీఏలు, పీఆర్‌సీలు ఇవ్వడం లేదు. రైతులకు భరోసా ఇవ్వలేదు” అని లక్ష్మణ్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా 11 ఏళ్ల మోదీ పాలనపై ఆయన ప్రశంసలు కురిపించారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ... ప్రతి రంగంలో దేశాన్ని నంబర్ వన్‌గా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 10. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మొగిలిపాక గ్రామం నుండి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 18 మందికి స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ఇండ్ల పట్టాలు అందజేసినారు, గ్రామంలోని సైదాబీ కి అందజేసినారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కమిటీ సభ్యులు ముద్ధసాని రామచంద్రారెడ్డి మామిడి సత్తిరెడ్డి పబ్బు ఎల్లయ్య నిశాఖ రెడ్డి యస అంజిరెడ్డి మొగిలిపాక పాపయ్య జ వెంకన్న నరేందర్ చారి మర్ల మల్లేష్ యాదవ్ మరియు లబ్ధిదారులు 18 మంది పాల్గొన్నారు,లబ్ధిదారులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

## భూభారతి ద్వారా భూ సమస్యలకు పరిష్కరిస్తాం, తాసిల్దార్ శ్రీకాంత్







జూన్ 10 ( సీ కే న్యూస్) చేగుంట : చేగుంట మండలం వడియారం గ్రామంలో మంగళవారం నాడు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన, భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు భూభారతి ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్తామని, మరియు, భూ సమస్య ఉన్న ప్రతి రైతు, ఈ భూభారతి సదస్సును వినియోగించుకోవాలని వారు చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, కోరారు,మరియు ఈసదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా తాను మాట్లాడుతూ ఇంతకు ముందు ఉన్న ధరణికి, బదులు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు, ఈ రెవిన్యూ సదస్సు ద్వారా దరఖాస్తు చేసుకుంటే వివిధ స్థాయిలలో ఆ సమస్యలు తప్పకుండా పరిష్కారం అవుతాయని, తెలిపారు ప్రజలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరంలేదన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ స్వప్న, మండల సీనియర్ సూపర్వైజర్ శ్రీనివాస్, కిలాసర్ రవీందర్, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## గత 100 సంవత్సరాలుగా ఉన్న రోడ్డును మూసివేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి.

- రెవెన్యూ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.
- అధికారులు రెతులను ఆదుకోవాలి



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 10. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఏదుల్ల గూడెం గ్రామ శివారులో గల రైతులు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ భూములకు వెళ్లే దారి గత 100 సంవత్సరాలుగా ఉండేదని గతంలో లెప్రసీ స్వచ్ఛంద సంస్థకు దారి తీశారని గతంలో ఈ దారికి జెడ్పిటిసి నిధుల కింద మట్టిరోడు పోయడం జరిగిందని భువనగిరి హైవే రోడ్డు నుండి మణిగండ్ల గుట్ట కు వెళ్లే దారిలో దాదాపుగా 400 ఎకరాల భూమి ఉంటుందని అంతేకాకుండా ప్రభుత్వ భూమి 150 ఎకరాలు ఉంటుందని ఈ భూములకు వెళ్లడానికి రైతులు గత 100 సంవత్సరాల కిందనే 18 ఫీట్ల బాటను ఏర్పాటు చేసుకొని వెళ్లడం జరుగుతుందని ఇటీవల మొదట ఉన్న రైతులు జూకంటి బీరప్ప గూడూరు మోహన్ రెడ్డి ఇరువురు కలిసి సర్వే చేయించుకొని బాటను మా భూమిలో ఉందని కడీలు నాటి ఫినిషింగ్ వేసుకొని బాటను చెడగొట్టారు.

రైతులు అంతా కలిసి స్థానిక అధికారులకు మరియు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని వారు పట్టించుకోవడంలేదని ఖరీఫ్ సీజన్లో పంట వేయడానికి వెళ్లాలంటే ఈ దారి లేకపోవడంతో పంట పండించాలన్న విత్తనాలు వేయాలన్న ట్రాక్టర్లు వెళ్లకుండా దారి మూసివేయడంతో పంట ఏ విధంగా వేయాలో అర్థం కావడం లేదని సంబంధిత అధికారులు పై అధికారులు స్పందించి బాటను చెడగొట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకొని గతంలో ఉన్న దారిని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరారు అంతేకాకుండా ఈ మధ్యకాలంలో కూడా మణిగండ్ల గుట్ట వద్ద ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించాలని ప్రభుత్వం ఆదేశం జారీ చేసిందని తెలిపారు ఇన్ని వసతులు ఉన్న రహదారిని మూసివేయడం మంచిది కాదని రైతులు తదితరులు వాపోయారు స్థానిక ఇరువురు రైతులు స్పందించి రైతుల కోసం ఊరు కోసం బాటను నిర్మించాలని అన్నారు ఇంతకుముందు ఏ విధంగా ఉన్న దారిని అదేవిధంగా చేసేవరకు ఆందోళన నిర్వహిస్తామని సంబంధిత ప్రభుత్వ కార్యాలయం వద్ద రహదారి ఏర్పాటు చేసే వరకు ధర్నా నిర్వహిస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో రైతులు కాసుల రాజశేఖర్,ఎంపాల బుచ్చిరెడ్డి, ప్రొద్దుటూరు కిరణ్ కుమార్, నరేందర్ రెడ్డి, ఏఆర్ఆర్ ఫారమ్స్ యజమానులు శ్రీనివాస్, గోపి స్థానిక రైతులు, ఏనుగు కొండల్ రెడ్డి, రమేష్ వర్మ, ఏనుగు మోహన్ రెడ్డి మునుకుంట్ల శేఖర్ తదితర నాయకులు రైతులు మా భూములకు వెళ్లే దారి మాకు ఇప్పించాలని పై అధికారులను కోరుతున్నారులి

## డిప్యూటీ స్పీకర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



జూన్ 10 (సీ కే న్యూస్) చేగుంట: చేగుంట మండలం, నూతన డిప్యూటీ స్పీకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి.తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ "రామచంద్ర నాయక్" ను ఈరోజు హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వాటర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో తాండ్ర విజయపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి లు పాల్గొన్నారు.

## భూభారతి ద్వారా భూ సమస్యలకు పరిష్కరిస్తాం, తాసిల్దార్ శ్రీకాంత్



జూన్ 10 ( సీ కే న్యూస్) చేగుంట : చేగుంట మండలం వడియారం గ్రామంలో మంగళవారం నాడు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన, భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు భూభారతి ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్తామని, మరియు, భూ సమస్య ఉన్న ప్రతి రైతు, ఈ భూభారతి సదస్సును వినియోగించుకోవాలని వారు చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, కోరారు,మరియు ఈసదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా తాను మాట్లాడుతూ ఇంతకు ముందు ఉన్న ధరణికి, బదులు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు, ఈ రెవిన్యూ సదస్సు ద్వారా దరఖాస్తు చేసుకుంటే వివిధ స్థాయిలలో ఆ సమస్యలు తప్పకుండా పరిష్కారం అవుతాయని, తెలిపారు ప్రజలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరంలేదన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ స్వప్న, మండల సీనియర్ సూపర్వైజర్ శ్రీనివాస్, కిలాసర్ రవీందర్, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ధర్మసాగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పిఎం పోషణ్ స్కీం





సీకే న్యూస్ జూన్ 10 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్
జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు , కుక్ కం హెల్పర్లకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి ఎం పోషణ్ స్కీం లో భాగంగా రోజువారి మెనూ ప్రకారంగా, నాణ్యమైన మధ్యాహ్న భోజన తయారీ, పిల్లలకు వడ్డించాల్సిన విషయ శిక్షణ శిబిరం, కార్యశాలను ధర్మ ప్రకాష్ సమన్వయకర్తగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మురళి, శ్రీనివాస్ ,సునందల అధ్యక్షవర్గంలో నిర్వహించారు. పథకం ఉద్దేశం, నిర్వహించాల్సిన తీరు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి కాంప్లెక్స్ పరిధిలోని 18 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , కుక్ హెల్పర్లకు తెలియజేయడమే కాకుండా వారిచే ప్రయోగాత్మకంగా నాణ్యమైన భోజనాన్ని తయారు చేయించి , వడ్డించారు.

## రాంపూర్ లో దేశినేని హన్మంతరవు సంతాప సభ అతడు లేని లోటు పుడ్చలేనిది.



స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



సి కె న్యూస్ :హన్మంతరవు లాంటి గొప్ప మిత్రుడు నాకు దొరకడం నా అదృష్టంగా భావిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాంపూర్ గ్రామ వాస్తవ్యులు దేశినేని హన్మంతరవు దశదిన కర్మ సందర్భంగా రాంపూర్ లోని వినాయక కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి , రేవూరి ప్రకాష్ రెడ్డి , కేఆర్. నాగరాజు , మేయర్ గుండు సుధారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశినేని హన్మంతరవు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనకు సంతాపం తెలుపుతూ 2నిమిషాలు మౌనం పాటించారు.

అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నా 35ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ప్రతీ సందర్భంలో నా వెంట ఉంటూ నన్ను ప్రోత్సహించారాని తెలిపారు. హన్మంతరవు కేవలం స్నేహితుడు మాత్రమే కాదని కుటుంబ సభ్యుడని అన్నారు. హన్మంతరావు తో, కుటుంబ సభ్యులతో విడదీయలేని అనుబంధాలు ఏర్పడ్డాయని అన్నారు. దేశినేని సోదరులు ఇప్పటికీ ఉమ్మడి కుటుంబంగా కలిసి ఉండడం గొప్ప విషయమని, అన్నదమ్ముల అనుబంధానికి నిదర్శనమని తెలిపారు. హన్మంతరవు అందరితో కలిసి, అందరిని కలుపుకుపోయే మృదు స్వభావి అని తెలిపారు. హన్మంతరవు లాంటి గొప్పమిత్రున్ని కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. హన్మంతరవు లేని లోటు ఎవరూ పుడ్చలేనిదని, కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని సూచించారు. ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటూ, సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. హన్మంతరవు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, హన్మంతరవు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో టిజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, దేశినేని హన్మంతరవు కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న పేదలకు ఇండ్లు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం.

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 10. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పింది కానీ క్షేత్రస్థాయిలో అధికార పార్టీ నాయకుల జోక్యంతో ఆ పార్టీ నాయకుల మనుషులకే ఇల్లు కేటాయిస్తున్నారని,అన్ని అర్హతలు ఉన్న పేదలకు ఇల్లు రావా అని మీడియా ద్వారా ప్రశ్నించారు, అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లొంగిన అధికారులు ఆ పథకం యొక్క నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా ఇల్లు కేటాయించారని,ఒకవైపు సామాజిక న్యాయం పాటించి కుల గణన ప్రకారం ముందుకు సాగుతామని ముఖ్యమంత్రి చెపుతుంటే గ్రామాలలో నాయకుడి సామాజిక వర్గానికి సగం ఇల్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.

## సహాయ ఉపకరణముల కై ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ



జూన్ 10 ( సీ కే న్యూస్)మెదక్ జిల్లా, చేగుంట మండలం, వికలాంగుల సహాయ ఉపకరణముల పంపిణీ కై ఆన్ లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డి .డబ్ల్యు. ఓ హైమావతి మంగళవారం ఒక ప్రకటన తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా అవసరమైన అర్హత కల్గిన వికలాంగులకు వివిధ సహాయక ఉపకరణములు ఉచిత పంపిణి చేయుటకు గాను అన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించడం అయినదని. 2025-2026 సంవత్సరమునకు గాను మెదక్ జిల్లా కు ఈ క్రింద తెలిపిన వివిధ సహాయక ఉపకరణములు కేటాయించడమైనది. రెట్రో పిట్టేడ్ మోటో రైజ్డ్ వెహికిల్(30), బ్యాటరి వీల్ చైర్(9), మొబైలు బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్ (12), బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్ (1), హైబ్రిడ్ వీల్చైర్ అటాచ్మెంట్ వీల్చైర్ (3) ల్యాప్టాప్ (డిగ్రీ స్టూడెంట్స్ (10), ల్యాప్టాప్ (హైయర్ ఎడ్యుకేషన్) (5), టబస్ (7), 5%స్త్ర% స్మార్ట్ ఫోన్ (1), ట్రై సైకిల్స్ (4), వీల్ చైర్స్ (4), చంక కర్రలు (15), వినికిడి యంత్రములు(1), అంధుల చేతి కర్రలు(15), స్మార్ట్ కేన్ (7), ఎంసీర్ చప్పల్(7). పైన తెల్పిన సహాయ ఉపకరణముల మంజూరి కై అర్హత గల వికలాంగులు తేది.07.06.2025 నుండి ?:18.06.2025 2 %ప్త్రజూం:ౌ/ంశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% 3 5 5 5 చేసుకోవచ్చును. నమోదు చేసిన దరఖాస్తుతో పాటు గా మెడికల్ బోర్డు (%ూాూణూా=జువీ%) ధ్రువ పత్రము, ఆదాయ ధ్రువ పత్రము (%ూఫ్వర్%), కుల, నివాస ధ్రువ పత్రములు, వయస్సు ధ్రువ పత్రము, వైకల్యము కనిపించే పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు (3), ప్రస్తుత విద్యా సంవత్సరములో విద్యనభ్యసిస్తున్న బోనఫైడ్ మరియు కళాశాల వారి లేఖ (రెట్రో పిట్టేడ్ మోటో రైజ్డ్ వెహికిల్, లాప్ టాప్, టబస్, మొబైలు బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 జి స్మార్ట్ ఫోన్స్ (నిరుద్యోగ శారీరక వైకల్యము గల వారు రెట్రో పిట్టెడ్ మోటో రైజ్డ్ వెహికిల్ కొరకు నోటరీ చే అట్టేస్ట్ చేయబడిన రూ.100/- నాన్ జుడిషియల్ స్టాంప్ పేపర్ పై సెల్ఫ్ డిక్లరేషన్) జతపర్చిన దరఖాస్తులు తేది: 19.06.2025 సాయంత్రం 5.00 గం.!! లోపుగా జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, మెదక్ జిల్లా యందు అందజేయవలసినదిగా తెలియజేయడమైనది.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



జూన్ 10 ( సీ కే న్యూస్ ) చేగుంట, చేగుంట మండలం, స్థానిక శానిటేషన్ వర్కర్స్ అవగాహన కార్యక్రమము జడ్పీహెచ్ఎస్ చేగుంట పాఠశాలలో నిర్వహించి వాళ్ల చేయవలసినటువంటి పనుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. టాయిలెట్స్ క్లీన్ చేయడం పాఠశాల పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచడము, మొక్కలకు నీళ్లు పెట్టడం, టాయిలెట్స్ శుభ్రం ఏ విధంగా చేయాలి మొదలైనటువంటి విషయాల పైన అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ, మండల ఆర్పీగా వ్యవహరించినటువంటి బాలయ్య, ఎస్జిటి మండలంలోని అన్ని పాఠశాలల సానిటేషన్ వర్కర్స్ అందరూ పాల్గొనడం జరిగింది.

# అమ్మ మాట అంగన్వాడి బాట ను విజయవంతం చేయాలి.

● జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనీనా

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 10,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జూన్ 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరగబోయే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ల నుండి సిడిపిఓల వరకు క్షేత్రస్థాయిలో భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా సోమవారం క్షేత్రస్థాయి సిబ్బందితో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా మాట్లాడుతూ ముందుగా అంగన్వాడి కేంద్రాలను ఆహ్లాదకరమైన వాతావరణం లో ఉండే విధంగా చూసుకొని పెరటి తోటలు పచ్చదనంపై శ్రద్ధ పెట్టి మొదటి రోజు వచ్చే పిల్లల తల్లితండ్రులతో అంగన్వాడి కేంద్రాలలో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసుకొని ఫోటో దిగే విధంగా చర్యలు తీసుకోని, కార్పొరేట్ విద్యాసంస్థలకు అతీతంగా విద్యా బోధన అందిస్తున్న విధానం పై తల్లితండ్రులకు అవగాహన కల్పిస్తూ, అంగన్వాడి కేంద్రాల శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు.మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను చేర్పించే విధంగా గ్రామ పట్టణ స్థాయిలో స్వయం సహాయక గ్రూప్ సభ్యులు పిల్లల తల్లితండ్రులచే అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, తదుపరి స్వచ్ అంగనవాడిలో భాగంగా అంగన్వాడి కేంద్రాలను శుభ్రపరచుకొని అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు పోషక విలు అంగనవాడి కేంద్రాలలో పోషణ వాటికలు ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహార విలువలు పెంపొందించే విధంగా అవగాహన కల్పించాలని, అంగనవాడి కేంద్రాలలో బోధిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యపై తల్లితండ్రులకు వివరిస్తూ అదేవిధంగా క్రీడా నైపుణ్యతతో కూడిన విద్యను ఏ విధంగా అనుసరించాలో తెలియపరచాల్సిన మెటీరియల్ను అంగన్వాడి కేంద్రాలలో ఉండే విధంగా చూసుకుంటూ, గ్రామా పట్టణాలలో ఉన్న ప్రతి ఒక్క అంగనవాడి కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి అట్టి కార్యక్రమానికి పిల్లల యొక్క తల్లితండ్రులు హాజరయ్యే విధంగా చూసుకోవాలని ఈ యొక్క సామూహిక అక్షరాభ్యాసానికి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు ఎవరైతే శారీరకంగా దృఢంగా ఉండి క్రమం తప్పకుండా హాజరవుతూ విద్యాభ్యాసంలో ముందంజలో ఉన్న తల్లితండ్రులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయాలని, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాలు అయినటువంటి విద్యుత్ సరఫరా నీటి సరఫరా, ప్రీ స్కూల్ కిట్, ఇప్పటికే సిద్ధంగా ఉంచామని, త్రుచా తప్పకుండా అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎత్తు బరువులు క్రమం తప్పకుండా చూస్తూ వారి యొక్క ఆరోగ్య స్థితిగతులు పై తల్లితండ్రులకు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అప్లికేషన్లలో నమోదు చేస్తూ పోషణ లోపం లేకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్ పై ఉందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ అమృతం పథకం రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మన జిల్లాలో లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని ఎవరైతే అంగన్వాడి కేంద్రాలలో 14 నుండి 18 సంవత్సరాల మధ్య నమోదైనటువంటి కిశోర బాలికలకు క్రమం తప్పకుండా అందజేస్తూ రక్తహీనత రహిత తెలంగాణ కోసం పాటుపడాలని కోరారు. గర్భిణీలు బాలింతలు చిన్నారులకు అంగనవాడి కేంద్రాలు అందించే పౌష్టికాహారం విలువలు తెలియజేస్తూ అంగన్వాడీ కేంద్రాలలోని వాటిని వినియోగించుకోవడం వల్ల కలిగే లాభాలు తెలియజేస్తూ, విధిగా కిశోర బాలికలకు అనేమియా బారిన పడకుండా వైద్య సిబ్బంది సహకారంతో రక్త పరీక్షలు నిర్వహించాలని రాష్ట్రంలోనే అత్యధిక ప్రాజెక్టులు కలిగిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కావున అత్యధికంగా మూడు సంవత్సరాల పైబడిన చిన్నారులందరూ అంగన్వాడి కేంద్రాలు హాజరై విధంగా చొరవ తీసుకొని ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. అదేవిధంగా 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు అంగనవాడి కేంద్రాలలో నిర్వహించాల్సిన కార్యక్రమ వివరాలు వెల్లడించడం జరిగింది.మొదటి రోజున అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలు తల్లితండ్రులు సెల్ఫీలు తీసుకునే విధంగా చొరవ తీసుకోవాలని, అంగనవాడి కేంద్ర పరిసరాలలో ఇంకుడు గుంతలతో పాటు పోషణ వాటికలు ఏర్పాటు చేయటం, గ్రామ పట్టణ స్థాయిలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పిల్లల తల్లితండ్రులచే ర్యాలీ నిర్వహించడం,స్వచ్ అంగనవాడి లో భాగంగా అంగనవాడి కేంద్రం పరిశుభ్రంగా ఉంచుకొని మౌలిక సదుపాయాలు అన్ని కల్పించాలని, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కల్పించడం, అంగన్వాడి కేంద్రాలలో బోధించే విద్యా విధానంపై తల్లిదండ్రుల అవగాహన కల్పించడం మన లక్ష్యమని తెలిపారు.



## దివ్యాంగులకు సహాయ ఉపకరణముల కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 10,**జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాల కొరకు అర్హులైన వారి నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనిన పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు.రిట్రో ఫిట్టేడ్ మోటార్ వాహనాలు 51, బ్యాటరీ వీల్ చైర్లు 15 , మొబైల్ బిజినెస్ బ్యాటరీ వీల్ చైర్లు20 ,బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో 1 , హైబ్రిడ్ వీల్ చైర్ 5 , లాప్టాప్స్ 23 , టాబ్స్ 13 , 5%+% స్మార్ట్ ఫోన్ 3 ట్రై సైకిల్ వీల్ చైర్లు వినికిడి యంత్రాలు కొరకు ఆన్లైన్ ద్వారా %ష్ట్రజూం:׃//స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు, అర్హతను అనుసరించి సహాయ ఉపకరణముల కొరకు ఈనెల 18లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చేసుకున్న దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం ఐ డి ఓ సి , గ్రౌండ్ ఫ్లోర్ 1 నందు దరఖాస్తులు అందించవలసిందిగా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు ఇతర వివరముల కొరకు
63019 81960 .83310 06010. నెంబర్లను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఈనెల 14న కొత్తగూడెంలో జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి.

అల్లాడి పాల్ రాజ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 10,**
స్థానిక ఏఎస్ఆర్ కాలనీ నందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం దేగల శివ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ.... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని 23 మండలాల ప్రతి గ్రామం నుండి మాల మహానాడు నాయకులు కార్యకర్తలు మాల మేధావులు, మాల ఉద్యోగులు, మాల యువకులు, మాల మహిళలు, మాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు అల్లాడి రాజు, వెంకటేశ్వర్లు, తిరుమల కుమార్ ,తుమ్మల రాణి,కే సంధ్య, దేగల వెంకటమ్మ, భాస్కర్ రావు, ఎర్ర పోతుల నర్సమ్మ, కళావతి , రాయపూడి లక్ష్మి , అల్లాడి సునీత అల్లాడి కమలా రాణి, సుధారాణి విజయ తుమ్మల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కర్నాల్ పల్లిలో ఇంటింటా బడిబాట, ఉపాధ్యాయులు



**జూన్ 10 (సీ కే న్యూస్) చేగుంట** : చేగుంట మండల్ కర్నాల్ పల్లి గ్రామంలో, బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కోసం ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది.
కరపత్రాలను పంచుతూ.. పాఠశాల విశేషాలను తెలియజేస్తూన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చదివినట్లయితే నైతిక విలువలతో కూడినటువంటి విద్య అందుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ఉపాధ్యాయులు ప్రేరణ కల్పించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టబోయిన సత్యనారాయణ, ఉపాధ్యాయులు బాలచంద్రం, మక్కరాజుపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాండు, శ్రీనివాసరావు, సరిత, రామకృష్ణ, సవితారాణి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ద్వారా భూ సమస్యలను పరిష్కరిస్తాం, తాసిల్దార్ శ్రీకాంత్





**జూన్ 10 ( సీ కే న్యూస్) చేగుంట** : చేగుంట మండలం వడియారం గ్రామంలో మంగళవారం నాడు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన, భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు భూభారతి ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్తామని, మరియు, భూ సమస్య ఉన్న ప్రతి రైతు, ఈ భూభారతి సదస్సును వినియోగించుకోవాలని వారు చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, కోరారు,మరియు ఈసదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్బంగా తాను మాట్లాడుతూ ఇంతకు ముందు ఉన్న ధరణికి, బదులు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు, ఈ రెవిన్యూ సదస్సు ద్వారా 49, దరఖాస్తులు వచ్చాయి, వివిధ స్థాయిలలో ఆ సమస్యలు తప్పకుండా పరిష్కారం అవుతాయని, తెలిపారు ప్రజలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరంలేదన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ స్వప్న, మండల సీనియర్ సూపర్వైజర్ శ్రీనివాస్, కిలాసర్ రవీందర్, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 10,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ముదిరాజ్ నగర్ అంగనవాడి కేంద్రంలో అమ్మ మాట – అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. అమ్మ మాట– అంగన్వాడీ బాట కార్యక్రమలో భాగంగా భద్రాచలం సెక్టార్ మరియు ఏ ఎస్సార్ సెక్టార్ సూపర్వైసోర్స్ చంద్రకళ , అనసూయ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు , ఆయలు కలిసి ముదిరాజ్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుమ్ముగూడెం సెక్టార్ సీడీపీఓ జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీఓ జ్యోతి మాట్లాడుతూ అంగనవాడి కేంద్రాలలో బోధిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యపై తల్లితండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ.

**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 10.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కాంచన పెల్లి గ్రామం నుండి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 14 మంది కి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఇండ్ల పట్టాలు అందజేసినారు, లబ్ధిదారులు, కుందారం బాలమణి,జక్క కమలమ్మ,జక్క వర లక్ష్మి,మంచోజు వాణి,ఈర్ల మనేమ్మ,జక్క స్వరూప,ఈరపాక జయశ్రీ,చిట్యాల కృపారాణి,కొలిచలమీ నాగ,చిట్యాల రాణి,పెద్దిటి శోభ,పాశం బంగారు రెడ్డి,ఈరపాక రూప,ఈరపాక ప్రియాంక, 14 మంది లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి సమక్షంలో పట్టాలు ఎమ్మెల్యే ద్వారా అందుకున్నారు,లబ్ధిదారులు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు, ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి జక్క రాజేందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ నెంబర్ అన్నాల మాధవి,ఎస్సి సెల్ అధ్యక్షులు వీరపాక నాగేష్, వీరపాక నరేష్, వీరపాక సుధాకర్, ఎన్ శ్రీనివాస్ రెడ్డి జక్క జంగారెడ్డి బద్దం గౌరారెడ్డి మరియు కాంగ్రెస్ కమిటీ సభ్యులు గ్రామ శాఖ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ ఫస్ట్ లిస్టులో రాణి ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు అందరికీ రెండవ లిస్టులో వస్తాయని ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కుంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 10.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన లబ్ధిదారులు తమ శక్తి మేరకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో జరిగిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పత్రాలను ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 400 నుండి 600 లోపు చదరపు అడుగుల మధ్యలోపు ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా మంజూరైన 586 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరయ్యాయని,పెండింగ్ లో ఉన్న మిగతా లబ్ధిదారులకు వారం రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని అన్నారు. ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం నాలుగు విడతల వారిగా రూ.5 లక్షలను మంజూరు చేస్తుందని అన్నారు. నెలరోజుల్లో నిర్మాణాలు ప్రారంభించాలని, లేని పక్షంలో మంజూరైన ఇళ్లు రద్దు అయ్యే అవకాశాలుంటాయని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తోందని, నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామన్నారు. ఇళ్ల నిర్మాణంలో నిధుల మంజూరుకు లబ్ధిదారులు అధికారులు, దళారులను ఆశ్ర యించవద్దని స్పష్టం చేశారు. నయా పైసా చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను చేపట్టి పనులను వేగవంతం చేసి ఇందిరమ్మ ఇంటి కలను సాకారం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, ఎఎంసి చైర్మన్ భీమా నాయక్, మత్స్యగిరి గుట్ట చైర్మన్ కొమ్మాడి నరేష్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, ఆర్డిఓ శేఖర్ రెడ్డి, తహసిల్దార్ దశరథ, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు నూతి రమేష్, కేశిరెడ్డి నీరజారెడ్డి, మాజీ సర్పంచులు పబ్బు ఉపేందర్ బోస్, వెల్వర్తి మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్, మర్ల మల్లేశం,యాదవ్ యాదవ సంఘం అధ్యక్షులు, బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న, కొండూరు సాయి, భాస్కర్, ఇక్కుర్తి స్వామి, కాటం గణేష్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రెవిన్యూ సిబ్బంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**కలెక్టర్ కు టీయూడబ్ల్యుజే జిల్లా కమిటీ వినతి**

**సి కె న్యూస్ ప్రతినిధి:**హనుమకొండ జిల్లా లోని అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (%ఎ%-143) హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు మస్కపురి సుధాకర్, ప్రధాన కార్యదర్శి అర్షం రాజ్ కుమార్ కలెక్టర్ ప్రావీణ్యను కోరారు.
మంగళవారం హనుమకొండ సుబేదారి లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.
ఈసందర్భంగా జిల్లాలోని ప్రసార మాద్యమల్లో పనిచేస్తూ,అక్రిడేషన్ కలిగి ఉన్న ప్రతి జర్నలిస్ట్ పిల్లలకు ప్రయివేట్ విద్యా సంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించే విధంగా జిల్లా విద్యా శాఖ అధికారి ద్వారా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.
కలెక్టర్ కు వినతి పత్రం అంజేసిన వారిలో యూనియన్ జిల్లా నాయకులు పోగాకుల అశోక్, బూరం ప్రశాంత్,తాళ్లపల్లి వేణు, గోకారపు శ్యా%శీ%,చింతల సత్యనారాయణ, రాజేందర్,బుడిగె శ్రీనివాస్,సిరిమిల్ల సదానందం,సతీష్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా హాస్పిటల్ శానిటేషన్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.

సిఐటియు డిమాండ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 10, భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్ పెండి %శీ%గ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హాస్పిటల్స్ సూపర్ నెంట్ ముదిగొండ రామకృష్ణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డిలు మాట్లాడుతూ గత మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని లేనియెడల భవిష్యత్తు లో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేసారు. కావున తక్షణమే పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, మరియుకాంట్రాక్ట్ కార్మికుల సంఘం నాయకులు ఉబ్బా రమా, ప్రమీల, రమణ, రమేష్, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విద్య,ఉద్యోగాలపై ప్రశ్నించకుండా యువతను మత్తుకు బానిసలు చేస్తున్న పాలకులు.

- మాదకద్రవ్యాల, బెట్టింగ్ యాప్స్ నిర్మూలనకై డి.వై.ఎఫ్.ఐ సమరంలో యువత కదలిరండి.
- డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ పిలుపు.
- సమాజ మార్పుకు ఆటంకంగా ఉన్న చెడు వ్యసనాలపై ప్రజలు పోరాడాలి.
- ప్రముఖ డాక్టర్ యలమంచిలి.రవీంద్రనాధ్ పిలుపు.
- సమాజ భాగస్వామ్యంతోనే ఐక్యంగా డ్రక్స్ మాఫియాను అరికడదాం.
- త్రీ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ కొండల్ రావు పిలుపు.
- చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా యువతను సైకిల్ యాత్రతో చైతన్యం చేసిన డి.వై.ఎఫ్.ఐ కి అభినందనలు.
- రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నున్న.నాగేశ్వరరావు
- చెడు వ్యసనాలు వద్దు పోరాటాలే ముద్దు నినాదంతో డి.వై.ఎఫ్.ఐ భవిష్యత్ పోరాటాలు.
- డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దిన్
- బోస్ బొమ్మ సెంటర్ లో డి.వై.ఎఫ్.ఐ జిల్లా వ్యాప్తంగా 12 రోజులు చేసిన "యువ చైతన్య సైకిల్ యాత్ర" ముగింపు సభ.
- జిల్లా వ్యాప్తంగా డి.వై.ఎఫ్.ఐ యువ చైతన్య సైకిల్ యాత్రకి విశేష స్పందన,వందలాదిగా హాజరైన యువత,ప్రజలు.



సి కె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం త్రీ టౌన్:విద్య,ఉద్యోగాలపై ప్రశ్నించకుండా యువతను పాలకులు మత్తుకు బానిసలు చేస్తున్నరనీ,మాదకద్రవ్యాల, బెట్టింగ్ యాప్స్ నిర్మూలనకై డి.వై.ఎఫ్.ఐ సమరంలో యువత కదలిరావాలని డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ పిలుపు.సమాజ మార్పుకు ఆటంకంగా ఉన్న చెడు వ్యసనాలపై ప్రజలు పోరాడాలి.ప్రముఖ వైద్యులు యలమంచిలి.రవీంద్రనాధ్ పిలుపు.సమాజ భాగస్వామ్యంతోనే ఐక్యంగా డ్రక్స్ మాఫియాను అరికట్టాలని త్రీ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ కొండల్ రావు పిలుపునిచ్చారు.చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా యువతను సైకిల్ యాత్రతో చైతన్యం చేసిన డి.వై.ఎఫ్.ఐ కి రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నున్న.నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.చెడు వ్యసనాలు వద్దు పోరాటాలే ముద్దు నినాదంతో డి.వై.ఎఫ్.ఐ భవిష్యత్ పోరాటాలు చేస్తానని డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దిన్ తెలిపారు.

డి.వై.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెడు వ్యసనాలు వద్దు- పోరాటాలే ముద్దు నినాదంతో జిల్లా వ్యాప్తంగా 12 రోజులపాటు చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర ముగింపు సభను డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం.వీరబాబు అధ్యక్షతన స్థానిక త్రీ టౌన్ బోస్ బొమ్మ సెంటర్ లో నిర్వహించడం జరిగింది.ఈ సభలో ముఖ్య వక్తలుగా వారు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో చెడు రుగ్మతులుగా మారిన మాదక ద్రవ్యాలు (డ్రక్స్),మద్యపానం, ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ నిర్మూలనకై అందరూ కలిసి ఐక్యంగా పోరాడాలని,అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు,నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు పిలుపునిచ్చారు. నేటి పాలకులు విద్యార్థులను,యువతను వారి హక్కుల గురించి, సమస్యల గురించి ప్రశ్నించకుండా వారిని చెడు వ్యసనాలను పెంచి పోషిస్తూ వాటికి బానిసలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు నేటి యువత,నిరుద్యోగులు ఈ చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వ్యతిరేకంగా ఉద్యోగాల నోటిఫికేషన్లు, నిరుద్యోగ భృతి, ఉచిత విద్య, వైద్యం కోసం పోరాడాలని, జిల్లా వ్యాప్తంగా చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా యువతను చైతన్యం చేస్తూ డి.వై.ఎఫ్.ఐ చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర చేయడం అభినందనీయం అన్ని,భవిష్యత్ లో ఈ చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా డి.వై.ఎఫ్.ఐ పోరాడుతుందని వారు తెలిపారు.ఈ సభలో డి.వై.ఎఫ్.ఐ మాజీ రాష్ట్ర,జిల్లా నాయకులు బొంతు.రాంబాబు, వై.విక్రమ్,యర్రా.శ్రీనివాసరావు,యం. ఏ జబ్బర్,యాత్రలో పాల్గొన్న డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల.ప్రభాకర్,రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్,యాత్ర మేనేజర్ సత్తెనపల్లి.నరేష్, జిల్లా నాయకులు గుమ్మ.ముత్తరావు,బొడ్డు.మధు,కూరపాటి.శ్రీను,విజయ్,నాగరాజు,యర్రా.సాయి,కార్తీక్,గోపినాథ్,ధీరజ్,రాకేష్,సైదులు,శ్రీను,ప్రజా సంఘాల నాయకులు వజనేపల్లి.శ్రీను,బండారు.యాకయ్య,భుక్య.శ్రీను,నాగుల్ మీరా,బి.సుదర్శన్,నగసులోచన,బేగం,అజిత తదితరులు పాల్గొన్నారు.

## చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- లైసెన్స్ సర్వేయర్ ద్వారా సమస్యల పరిష్కారం వేగవంతం
- చింతకాని మండలం వందనం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించిన జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ చింతకాని, జూన్ -10:నూతన చట్టం భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం చింతకాని మండలం వందనం గ్రామ, గ్రామ పంచాయతీ భవనం ఆవరణలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రెవెన్యూ సదస్సులో నిర్వహిస్తున్న రిజిస్టర్ల ను పరిశీలించి ఎటువంటి భూ సమస్యలు అధికంగా వస్తున్నాయి వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాదా బైనామా కేసులను హై కోర్టు నుంచి అనుమతి రాగానే నిబంధనల ప్రకారం కబ్జాలో ఎవరు ఉన్నారో విచారించి, అర్హుల పేరిట పట్టాలు అందిస్తామని తెలియ జేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఆర్.ఎస్.ఆర్. సమస్యలను విస్తీర్ణం ఉంటే సర్వే చేసి పరిష్కరించాల్సి ఉంటుందని, భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో అందించే భూ హక్కుల పట్ల ఏదైనా అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ కోర్టుల్లో ఉచితంగా అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని కలెక్టర్ దరఖాస్తుదారులకు తెలిపారు.

ప్రతి భూ సమస్యకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని దరఖాస్తుదారులకు భరోసా కల్పించాలని అన్నారు. అసైన్మెంట్ భూముల కొనుగోలు చేసింది పేదలు ఉంటే పట్టాలు జారీ చేస్తామని, లేని పక్షంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం త్వరలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి పేదలకు భూముల పంపిణీకి సిద్ధపడుతోందని అన్నారు.

భూములకు దారి సమస్య ఉందని ఒక దరఖాస్తుదారుడు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, రెవెన్యూ కోర్టులో ఆర్డర్ పాస్ చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సర్వే వేగవంతంగా చేసేందుకు ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ అందించి లైసెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు, ప్రస్తుతం సర్వేయర్లకు శిక్షణ అందిస్తున్నామని, త్వరలోనే వీరికి లైసెన్సులు అందించి సర్వే చేస్తామని అన్నారు.

ప్రతి మండల కేంద్రంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేసి అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నామని, మండలాల్లో ఏర్పాటు చేసిన తర్వాత పెద్ద గ్రామాల్లో కూడా గ్రంథాలయాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

వ్యవసాయ విస్తరణ అధికారులు రెగ్యులర్ గా వచ్చి సలహాలు సూచనలు ఇస్తున్నారా, ఏం పంటలు సాగు చేస్తున్నారు వంటి వివరాలు రైతుల దగ్గర నుంచి కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వసతులు, నాణ్యమైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, ఒక సంవత్సరం పిల్లలను ప్రభుత్వ బడులకు పంపి, పిల్లలలో వచ్చే మంచి మార్పులను గమనించాలని అన్నారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట చింతకాని మండల తహసిల్దార్ కే. అనంత రాజు, పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాస్, రైతులు, గ్రామస్తులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయ పెంపు మార్గాలను మహిళలు అన్వేషించాలి.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- స్త్రీ శక్తి భవనం పెండింగ్ పనులకు 5 లక్షల రూపాయల చెక్ అందజేసిన కలెక్టర్
- చింతకాని మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం - చింతకాని, జూన్ - 10:ఆదాయ పెంపు మార్గాలను మహిళలు అన్వేషించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం చింతకాని మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్త్రీ టీ స్టాల్ షాపు ను పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్త్రీ టీ షాప్ దగ్గర కాఫీ త్రాగి డబ్బులను ఫోన్ పే ద్వారా కలెక్టర్ చెల్లించారు.

వ్యాపారం ఎదుగుదలకు వినూత్న పద్ధతులు ఆలోచించుకోవాలని కలెక్టర్ సూచించారు. సిటిజన్ సర్వీసెస్ పై శిక్షణ తీసుకొని షీ రాక్స్ సెంటర్ కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. సీజన్ కు అనుగుణంగా స్నాక్స్ అందుబాటులో పెట్టి విక్రయించాలని అన్నారు. వ్యాపారం విస్తరించేందుకు అవసరమైన సహాయ, సహకారాలు ప్రభుత్వం తరపు నుండి పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు.

మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేస్తే ఎలా నడుస్తుందో పరిశీలించాలని అన్నారు. చింతకాని మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనం నిర్మాణ పెండింగ్ పనులకు 5 లక్షలు అవుతుందని కోరగా జిల్లా కలెక్టర్ వెంటనే 5 లక్షల చెక్ ను ఎంపీడీవోకు అందిస్తూ నెల రోజుల లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

చింతకాని స్త్రీ శక్తి భవనంలో ముందస్తుగా కనీస అవసరాలతో భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు రెగ్యులర్ గా సమావేశం అవుతూ చర్చలు జరిపి ఆదాయ సంపాదన మార్గాలు అన్వేషించాలని, మహిళా మార్ట్, షి రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్ మహిళల నుంచి వచ్చిన ఆలోచనల ప్రకారం ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా మార్ట్ లో ఎటువంటి పదార్థాలు విక్రయించాలో జిల్లా మహిళా సమాఖ్యలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మార్పులు తీసుకుని వచ్చామని, తనకు ఒక సంవత్సరం గడువు ఇచ్చి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం ఎలా అందుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల సమయంలో అనవసరంగా సిజేరియన్ ఆపరేషన్ లు జరుగుతున్నాయని, మహిళా సమాఖ్య సమావేశాల్లో ఇటువంటి అంశాలను చర్చించి సాధారణ ప్రసవాల వల్ల కలిగే లాభాలు వివరించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఏక రూప దుస్తుల కుట్టు డబ్బులు చివరి మహిళకు అందించాలని అన్నారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట చింతకాని మండల తహసీల్దారు అనంతరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, ఏపిఎం శ్రీనివాస్ రావు, స్త్రీ టీ షాప్ నిర్వాహకురాలు కె. భవాని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జిల్లా వ్యాప్తంగా మహిళల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణకు ప్రణాళిక
- చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/చింతకాని, జూన్ -10: మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలని, పారదర్శకంగా ఇసుక రవాణా జరగాలని, ఎటువంటి అక్రమాలు జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా సంఘాలపై ఉన్న నమ్మకంతో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఇసుక పాయింట్ ఏర్పాటు చేసామని, ఇక్కడ ఎటువంటి అవకతవకలు అక్రమాలు జరగడానికి వీలు లేదని అన్నారు. కూపన్ ఆధారంగా మాత్రమే ఇసుక పాయింట్ నుంచి ఇసుక తరలింపు జరగాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని ట్రిప్పులు ఇసుక పోతుంది, ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తున్నారా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు.

ఇసుక కూపన్ లను, చెరువు వద్ద లోడ్ అవుతున్న ట్రాక్టర్ వద్ద ఉన్న కూపన్ ను కలెక్టర్ పరిశీలించారు. లోడింగ్ కు ఎంత డబ్బు ఖర్చు అవుతున్నది అడిగి తెలుసుకున్నారు. జేసిబి లను అనుమతించడానికి వీలు లేదని అన్నారు. ఇసుక పాయింటు వద్ద 10 రోజుల్లో చెక్ పోస్ట్ వంటిది మహిళలు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు.

ఇసుక పాయింట్ వద్ద త్రాగుబోతుల సమస్య ఎక్కడ వచ్చినా వెంటనే తహసిల్దార్, పోలీసుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇసుక పాయింట్ నిర్వహణ బాధ్యతలను మహిళా సమాఖ్య లకు అప్పగించడం జరుగుతుందని అన్నారు.

స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ వంటి వినూత్న వ్యాపార యూనిట్లు మహిళా సంఘాల ద్వారా జిల్లాలో మరిన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.

చిన్న మండవ గ్రామంలో జరుగుతున్న ప్రయత్నం నివేదిక వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా కూడా మహిళా సంఘాల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణ అవకాశాలు పరిశీలించాలని కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దారు కె. అనంతరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, ఏపిఎం శ్రీనివాస్ రావు, సింధు గ్రామ సమాఖ్య సభ్యులు బేబీ రాణి, లక్ష్మీ, ఇందిరా, భాగ్యలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## క్లినికల్ శిక్షణ కొరకు జూన్ 21లోగా దరఖాస్తు చేసుకోవాలి.....

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -10:ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి, జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూన్ 21లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అధికార పార్టీ నాయకుల మనుషులు అయితే ఇల్లు వస్తుందా!...

- అర్హతలు ఉన్న పేదలకు ఇల్లు రాదా!....
- కవిడే సురేష్ సీపీఎం శాఖ కార్యదర్శి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 10. మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పింది.కానీ క్షేత్ర స్థాయిలో అధికార పార్టీ నాయకుల జోక్యంతో ఆ పార్టీ నాయకుల మనుషులకే ఇల్లు కేటాయిస్తున్నారని అన్ని అర్హతలు ఉన్న పేదలకు ఇల్లు రావా అనీ సీపీఎం శాఖ కార్యదర్శి కవిడే సురేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

మంగళవారం రోజున వలిగొండ మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసిన సందర్భంగా సురేష్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వలిగొండ మండలంతో పాటుగా గోకారం గ్రామంలో అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లొంగిన అధికారులు ఆ పథకం యొక్క నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా ఇల్లు కేటాయించారని,ఒక వైపు సామాజిక న్యాయం పాటించి కుల గణన ప్రకారం ముందుకు సాగుతామని ముఖ్యమంత్రి చెబుతుంటే గ్రామాలలో నాయకుడి సామాజిక వర్గానికి సగం ఇల్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం అనీ అన్నారు.గోకారం గ్రామంలో భార్య భర్తలు ఇద్దరు వికలాంగులు అయినా లిస్టు లో పేరు లేదని జిల్లా కలెక్టరు కార్యాలయంలో విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని,గ్రామంలో సెంటు భూమిలేని పేదలకు కాకుండా రాజకీయ కోణంలో ఆలోచించి వారికి కాకుండా వారి కార్యకర్తలకే ఇల్లు కేటాయించడం సరైంది కాదని,రాజకీయ నాయకుల ఒత్తిడికి లొంగి నిబంధనలు తుంగలో తొక్కిన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని అన్నారు.క్షేత్ర స్థాయిలో గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగకపోవడం వలన నిజమైన లబ్ధిదారులు మోసపోయారని అన్నారు.

## తిరుమలకు భారీగా పెరిగిన రద్దీ

వేసవి సెలవులు ముగిసి మరో నాలుగురోజుల్లో పాఠశాలలు ప్రారంభంకానుండటంతో తిరుమలకు భక్తులు పోటెత్తుతున్నారు. తిరుమల కొండపై ఎటుచూసిన భక్త జన సందోహమే కన్పిస్తోంది. సెలవుదినాలు కావడంతో భక్తుల రద్దీ కొనసాగుతోంది. తిరుమలలో ఉన్న 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయి శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్లలో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతోందని టీటీడీ అధికారులు వివరించారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు దర్శనానికి 6 గంటలు పడుతోంది. కల్యాణకట్టలు, లడ్డూ కేంద్రం, అఖిలాండం, అన్నప్రసాద భవనాలూ రద్దీగా మారాయి. గదులకు డిమాండ్ మరింత పెరిగిపోయింది. గదులు పొందేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరాల్సి వచ్చింది. సీఆర్వో ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. అలాగే అలిపిరి, శ్రీవారిమెట్టు మార్గాలు కూడా భక్తులతో కిటకిటలాడుతున్నాయిస్లాటెడ్ సర్వదర్శన టోకెన్లు జారీ చేసే భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసం కూడా రద్దీగా మారాయి. నిన్న స్వామివారిని 88వేల2వందల57 మంది భక్తులు దర్శించుకోగా 45వేల068 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల రూపేణ శ్రీవారి హుండీకి రూ.3.68 కోట్లు వచ్చాయని తెలిపారు. ఈనెల 9 నుంచి 11వతేదీవరకు తిరుమలలో శ్రీవారి ఆలయంలో సాలకట్ల జ్యేష్ఠాభిషేకం జరుగనుంది. ఏటా జ్యేష్ఠమాసంలో మూడురోజుల పాటు తిరుమల శ్రీవారికి జ్యేష్టాభిషేకం నిర్వహించనున్నారు. మొదటి రోజున శ్రీ మలయప్ప స్వామివారి బంగారు కవచాన్ని తొలగించి హోమాలు, అభిషేకాలు, పంచామృత స్నానం, తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారికి వజ్రకవచం అలంకరిస్తారు. రెండో రోజు ముత్యాల కవచంతో స్వామిని అలంకరిస్తారు. మూడోరోజు తిరుమంజనాదులు పూర్తిచేసి తిరిగి బంగారు కవచాన్ని సమర్పిస్తారు. జ్యేష్ఠాభిషేకం సందర్భంగా తిరుమలకు భక్తుల రాక మరింత పెరుగుతుందని టీటీడీ అంచనా వేస్తోంది.

## జగన్ అదే తప్పు... మళ్లీ..మళ్లీ చేస్తున్నారా

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం వస్తున్నారు. అది చూసి తనకు మళ్లీ అధికారం వస్తుందని నమ్ముతున్నారు. అందుకే కొంత నిర్లక్ష్యం జగన్ లో కనపడుతుంది. ఈసారి కూడా తన ఫేస్ ను చూసి మాత్రమే జనం ఓట్లు వేస్తారన్న నమ్మకంతోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. ఎందుకంటే నాయకులతో నిత్యం సమావేశాలు జరపడం, సమీక్షలు నిర్వహించుకోవడం వంటి వాటికి జగన్ నాడు- నేడు దూరమే. అంతా నావల్లనే జరగాలన్న ధోరణిలోనే ఇంకా జగన్ ఉన్నట్లు కనపడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా కార్యక్రమాలను చేపట్టడం ప్రతిపక్ష పార్టీకి అవసరం. ఎందుకంటే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది కూడా ప్రతిపక్షమే.... అయితే ఏడాది నుంచి అనేక కార్యక్రమాలకు వైసీపీ పిలుపు నిచ్చింది. కానీ జగన్ మాత్రం అందులో ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. అనేక కార్యక్రమాలు చేపట్టినా జగన్ వాటికి దూరంగా ఉండటం, తాను ఒక్క పిలుపు నిస్తే చాలు అన్న వైఖరి జగన్ లో స్పష్టంగా కనపడుతుంది. ఏడాది నుంచి జగన్ రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో బయటకు రావడం, అక్కడక్కడా పరామర్శలు, భరోసా యాత్రలు, వివాహాది శుభకార్యాలకు హాజరు కావడం మినహా జగన్ నేరుగా ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొనింది లేదు. అధికారంలోకి రానప్పుడు జగన్ దీక్షలు, ధర్నాలు స్వయంగా చేస్తూ జనానికి దగ్గరయ్యారు. కానీ మాజీ ముఖ్యమంత్రిగా ఆయన ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు.ఈ నెల 4వ తేదీన ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదంటూ వెన్నుపోటు దినం అని జగన్ ప్రకటించారు. అంతవరకూ బాగానే ఉంది. అది కూడా అందరూ నేతలు ఇందులో పాల్గొనాలని కోరారు. తాను మాత్రం బెంగళూరులో ఉన్నారు. ఇది క్యాడర్ లోనూ, ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళుతుందని నేతలు చెబుతున్నారు. అదే జగన్ ఏదో ఒక జిల్లాలో వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని ఉంటే కార్యక్రమానికి మంచి హైప్ వచ్చేదని, మీడియా అటెన్షన్ కూడా వచ్చేదని, జగన్ చేజేతులా ఈ అవకాశాలను తానే దూరం చేసుకుంటున్నారని సొంత పార్టీకి చెందిన సీనియర్ నేతలే వ్యాఖ్యానిస్తున్నారంటే జగన్ కు అర్థం కావడంలేదాజగన్ కూడా ఎన్నికలకు కొద్ది రోజులు ముందు మాత్రమే జనంలోకి రావాలని అనుకుంటున్నట్లుంది. అప్పటి వరకూ అడపా దడపా ఏవో కొన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లడమే మంచిదని భావిస్తున్నారు. నేతలు, క్యాడర్ ను ముందుగా రోడ్డు మీదకు తీసుకు వచ్చి వారిని యాక్టివ్ చేసిన తర్వాత మాత్రమే తాను రంగంలోకి దిగాలని భావిస్తున్నట్లుంది. తాను హాజరయిన కార్యక్రమం సూపర్ సక్సెస్ కావాలని, అది అధికారాన్ని మళ్లీ తెచ్చె పెట్టేలా ఉండాలన్న ఆలోచనతోనే ఆయన ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లుందని పార్టీకి చెందిన సీనియర్ నేతలే అంటున్నారు. అంటే ఒకవేళ గెలిస్తే క్రెడిట్ తన ఖాతాలో పడేలా జగన్ వ్యవహరిస్తున్నారని, అది మంచిది కాదని కొందరు వైసీపీ సానుభూతి పరులు కూడా సూచిస్తున్నారు. అధికారంలోకి రాకముందు ఉన్న పరిస్థితులను, నాడు చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకోవాలని కోరుతున్నారు.

## రాజకీయాల్లోకి జూనియర్...

ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు వచ్చినప్పుడల్లా జూనియర్ ఎన్టీఆర్ అంశం తెరపైకి వస్తుంది. తాజాగా కేకే సర్వే సంస్థలో కూడా ఎక్కువ మంది జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నట్లు తేలింది. పార్టీలకు అతీతంగా ఆయనకు మద్దతు లభిస్తుందని, అదే సమయంలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉందని తమ సర్వేలో తేలినట్లు కేకే సంస్థకు చెందిన సర్వే తెలిపింది. అంతే కాకుండా జూనియర్ ఎన్టీఆర్ కు పద్దెనిమిదేళ్లకు పైబడిన వారు మాత్రమే కాకుండా 42 ఏళ్లకు పైబడిన వారు కూడా రాజకీయాల్లోకి వస్తే మద్దతు తెలుపుతామని చెబుతున్నారని ఆ సంస్థ సర్వే లో వెల్లడయినట్లు కేకే సంస్థకు చెందిన కిరణ్ కోటేటి తెలిపారు. 2009 ఎన్నికల తర్వాత జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల జోలికి రాకపోయినా ఆయన ను కావాలనుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ఒకింత ఆశ్చర్యకరమేనని చెప్పాలి. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి జూనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంపై చర్చ జరుగుతుంది. అయితే జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఏ పార్టీకి మద్దతుదారుగా లేరు. తన తాత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి విధేయుడిగా ఉన్నానంటూ పలు మార్లు ప్రకటించిన జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే ఎందులోకి వస్తారు? తెలుగుదేశం పార్టీలో ఇప్పుడయితే ఖాళీ లేదు. ఎందుకంటే నారా లోకేశ్ యువనేతగా టీడీపీలో పాతుకుపోయారు. టీడీపీ భవిష్యత్ నేతగా ఆయన ఎమర్జ్ అయ్యారు కూడా. ఆయన టీడీపీ జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. రేపో మాపో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యే అవకాశాలున్నాయి. అదే సమయంలో చంద్రబాబు తర్వాత టీడీపీ వారసత్వం కూడా లోకేశ్ కు మాత్రమే చెల్లుతుంది. . ఇక జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే ఆయనకు తెలుగుదేశం పార్టీ అంటే వల్లమాలిన ప్రేమ. అదే సమయంలో నారా కుటుంబంతో అంత సఖ్యత లేదు. తన తండ్రి హరికృష్ణ నుంచి ఆ గ్యాప్ అలాగే కొనసాగుతుంది. అదే సమయంలో టీడీపీని టేకోవర్ చేసే అవకాశం కూడా లేదు. ఎవరో అభిమానులు ఆశించినంత మాత్రాన అది ఆచరణలో సాధ్యమయ్యే పనికాదు. రాజకీయం వేరు.. సిల్వర్ స్క్రీన్ వేరు. పైగా జూనియర్ ఎన్టీఆర్ ది చిన్న వయసు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ గా మరిన్ని సినిమాలు చేయాలని ఆయన ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ సమయంలో ఏపీ రాజకీయాల్లోకి వేలు పెడతారని ఎవరూ అనుకోరు. ఎందుకంటే ఆయన అనేక సార్లు ఇందుకు సంబంధించిన క్లారిటీ ఇచ్చేశారు. చేర్చారు ఇప్పుడున్న సమయంలో... తనకు సినిమాలంటే పిచ్చి అని అదే సమయంలో తన తాత స్థాపించిన తెలుగుదేశం పార్టీ అంటే ప్రేమ అని చెప్పారు. అంత మాత్రాన బంగారం లాంటి అవకాశాలున్న సినీ రంగాన్ని వదులుకుని ఏదో సాధిద్దామని, సేవ చేద్దామని అయితే ఈ వయసులో ఆయన రాజకీయాల్లోకి వచ్చే అవకాశం లేదు. ఇంకా అందుకు చాలా సమయం ఉంది. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఆగమానికి కూడా సరైన సమయం కాదు. ఏపీలో పర్టిక్యులర్ గా టీడీపీ, వైసీపీ క్షేత్రస్థాయిలో బలంగా ఉన్నాయి. టీడీపీ దారుణంగా దెబ్బతిన్న సమయంలోనే ఆ ఛాన్స్ జూనియర్ కు దక్కే అవకాశముంది తప్పించి ఇప్పట్లో తారక్ రాజకీయ తెరపై మెరిసే అవకాశం లేదన్నది మాత్రం వాస్తవమని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

# శభాష్ మాధవీలత...

కాశ్మీరాన్ని భారత దేశంతో కలపాలనే శతాబ్దాల కల సాకారమైంది. చీనాబ్ వంతెన నిర్మాణం పూర్తయింది. ఎప్పుడో 132 ఏళ్లకు పూర్వం ఆనాటి రాజరిక పాలకులు కన్న కలను ఈ నాటి ప్రజాస్వామ్య ప్రభుత్వం సాకారం చేసింది.

జమ్మూ కాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో చీనాబ్ నదిపై నిర్మించిన చీనాబ్ రైల్వే వంతెనను ఇటీవలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా గుర్తింపు పొందిన చీనాబ్ వంతెన ఒక సాకేతిక అద్భుతం. భారత రైల్వే చరిత్రలో ఇదొక మైలురాయి. అంతే కాదు ప్రపంచం ఎదుట మనం భారతీయులం తలెత్తుకుని నిలిచేలా చేసిన మరో సాంకేతిక అద్భుతం చీనాబ్ వంతెన నిర్మాణం.అత్యంత కఠిన వాతావరణ పరిస్థితులు, భౌగోళిక సంక్లిష్టతలు ఉన్న శివాలిక్ పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ చీనాబ్ నదిపై ఈ వంతెనను నిర్మించారు. వంతెన అంటే వంతెన కాదు.. అదొక ఇంగినీరింగ్ అద్భుతం.. చీనాబ్ నదీగర్భం నుండి 359 మీటర్ల ఎత్తులో నిర్మించిన చీనాబ్ వంతెన, ప్రపంచ పర్యాటక వింతల్లో ఒకటిగా పేర్కొనే పారిస్‌లోని ఐఫిల్ టవర్ ను తలదన్నేలా నిర్మితమైన మహాద్భుతం. అవును ఐఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో చీనాబ్ వంతెన నిర్మాణం అయింది.ఇలా చెప్పుకుంటూ పోతే చెప్పుకోలేనన్ని వింతలు, విశేషాల సమాహారం చీనాబ్ బ్రిడ్జి. ఈ ఆలోచన సాకారం కావడానికి ఏకంగా 132 ఏళ్లు పట్టింది. 1,315 మీటర్ల పొడవైన వంతెన నిర్మాణానికి ఇంతకాలం పట్టిందంటేనే అది ఎంతటి కష్ట సాధ్యమైన కార్యమో వేరే చెప్పనక్కర లేదు. అంతే కాదు ఎంతటి అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయగల సామర్థ్యం మనకు ఉందని ప్రపంచానికి చాటి చెప్పిన మహాద్భుతం.నిజానికి.. ఇది ఈనాటి ఆలోచన కాదు. దేశ విభజనకు ముందు అప్పటి కాశ్మీర్ రాజు రాజా హరిసింగ్ ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లైన్ నిర్మాణం కోసం తొలి అడుగు వేస్తే.. స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ పాలకుల కాలంలో.. స్వాతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ మొదలు మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వరకు, రాజా హరిసింగ్ కలను సాకారం చేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయి. ఒకప్పుడు,, అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ రూ.50 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేశారు. కానీ, అది అమలు కాలేదు. ఇప్పుడు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.43,800 కోట్ల వ్యయంతో రాజా హరిసింగ్ కలను సాకారం చేసింది. ఆ రోజున.. ఆ మార్గంలో స్టీమ్ ఇంజిన్ రైలు చాలని అనుకుంటే, ఈ రోజున అదే మార్గంలో వందే భారత్ రైలు పరు గులు తీస్తోంది.ప్రదాని నరేంద్ర మోదీ మొదలు మన దాకా.. అందరం సగౌరవంగా తలెత్తుకుని నిలిచామంటే.. అసాధ్యాలను సుసాధ్యం చేసి.. ఇంతటి మహాద్భుతాన్ని మన ముందు నిలబెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారు. సాకేతిక సాంకేతిక విజ్ఞానాన్ని వడపోసిన మేథా యోధుల మొదలు, రాళ్లెత్తిన కూలీల వరకూ.. ఎందరో.. ఎందరెందరో ఉన్నారు. అలాంటి వారిలో జి. మాధవీలత ఒకరు. బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాక్ ఇంజనీరింగ్ నిపుణురాలు. మాధవిలత ఈ ప్రాజెక్టుపై జియోటెక్నికల్ కన్సల్టెంట్‌గా 17 సంవత్సరాలు పని చేశారు. నిర్మాణం సవాళ్లతో నిండిపోయింది, అయినా ఆమె, తమ బృందంతో కలిసి వీచే ఎదురు గాలులను సవాలుగా తీసుకుని ఎదురు నిలిచి, డిజైన్ యాజ్ యు గో విధా నంలో,ప్రపంచాన్ని అబ్బురపరిచే, ఇంజనీరింగ్ అదుతాన్ని ఆవిష్కరించారు.. చీనాబ్ వంతెన ప్రణాళిక 2005 లో ప్రారంభమైంది, 2022 లో ట్రయల్ రన్ పూర్తయింది. నిజానికి.. ఈ ప్రాజెక్ట్ పుర్తయిందంటే.. అందుకు, ప్రధాన కారణం మాధవీలత. కొండలు గుట్టలను పిండి చేస్తూ.. అసాధ్యాలను సుసాధ్యం చేస్తూ.. అధ్భుత నిర్మాణాలతో ముందుకు సాగిన మాధవీలత.. 17 ఏళ్ల చారిత్రక చీనాబ్ నిర్మాణ ప్రయణాన్ని మాటల్లో వర్ణించడం సామాన్యులకు సాధ్యం కాదు. అందుకే.. ఆమె మాటల్లోనే చెప్పాలంటే.. చీనాబ్ వంతెన వంటి సివిల్ ఇంజనీరింగ్ అద్భుత నిర్మాణం, ప్రణాళిక రూపకల్పనతో మొదలైన తొలి అడుగు నుంచే సవాళ్ళను ఎదుర్కొంది. ప్రతి అడుగులోనూ అవరోధాలు ఎదురయ్యాయి. ముదుకు సాగే కొద్దీ, భౌగోళిక పరిస్థితిలో వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు కొత్త సవాళ్ళను ముందుంచాయి. నిరంతరం మారుతున్న భౌగోళిక, భూసాంకేతిక పరిస్థితులను పరిగణ నలోకి తీసుకుంటే.. ముందుగా నిర్దేశించుకున్న ప్రణాళిక ఆధారంగా, ముందుగా నిర్ణయించిన పరిష్కారాలతో బలమైన డిజైన్ రూపొందించడం అసాధ్యంగా మారిందని ఆమె ఇటీవల ఒక పత్రికలో రాసిన వ్యాసంలో, వివిధ పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో పేర్కొన్నారు. అందుకే.. డిజైన్ యాజ్ యు గో విధానం ఎంచుకుని ముందుకు సాగినట్లు చెప్పారు. డిజైన్ యాజ్ యు గో విధానం అవలబించడం వల్లనే నిర్మాణం పూర్తయిందని వివరించారు. నిటారుగా నిలిచిన ఎత్తైన రాతి కొండులు, ఏటవాలుగా నేలకు వాలిన పర్వత శ్రేణులను అనుసంధానం చేస్తూ నిర్మాణ పనులను సాగించడం, ముఖ్యంగా స్థంభాల పునాదులు నిర్మించడం ఒక ప్రధాన సవాలుగా మారిందని చెప్పారు. అయితే.. దృఢ చిత్తంతో ముందుకుసాగి అసాధ్యాలను సుసాధ్యం చేశామని మాధవీ లత చెప్పారు. నిజానికి.. చీనాబ్ వంతెన సాకారం చేయడంలో.. మెయిన్ పిల్లర్ పాత్రను పోషించిన మాధవీలతతో పాటుగా మరెందరో చేసిన కృషి అసాధారణం, అత్యద్భుతం. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలోని యడుగుండ్లపాడు గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన మాధవి, %జేఛీఖ% నుంచి %దీ.ఎవష్త్ర, ఛీ×ు% వరంగల్ నుంచి %వీ.ఎవష్త్ర% (గోల్డ్ మెడల్), %××ు% మద్రాస్ నుంచి %ూష్ట్ర.ణ% (2000) పూర్తి చేశారు. 2003 నుంచి %××ూఎ%లో ప్రొఫెసర్‌గా, ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. 2021లో ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ నుంచి బెస్ట్ ఉమెన్ జియోటెక్నికల్ రీసెర్చర్ అవార్డు సైతం అందుకున్నారు. 2022లో భారతదేశంలోని టాప్ 75 ఉమెన్ ఇన్ %ూుజూూవీ%లో చోటు దక్కించుకున్నారు.ప్రస్తుతం బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో జియోటెక్నికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. IIScలో

మొదటి మహిళా ఫ్యాకల్టీగా, జియోటెక్నికల్ ఇంజనీరింగ్ భవనంలో మహిళల కోసం టాయిలెట్ సౌకర్యం కోసం మాధవీలత పోరాడారు. ఆమె ల్యాబ్‌ను మహిళా విద్యార్థులకు సమాన అవకాశాల కల్పనకు కృషి చేశారు. 2007లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి టీచర్ ఎక్స్‌ట్రాఆర్డినరీ అవార్డును మాధవీలత అందుకున్నారు. తెలుగు సంతతికి చెందిన మాధవి లత, ఒకప్పుడు డాక్టర్ కావాలని కలలు కన్నారు. కానీ ఇంజనీరింగ్ వైపు మళ్ళీ చినాబ్ వంతెన నిర్మాణంలో చారిత్రక విజయాన్ని సాధించారు.అందుకే.. ప్రదాని మోదీ.. ఈ అద్భుత సృష్టిలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరినీ పేరు పేరున అభినందించారు. ముఖ్యంగా.. ప్రధాని మోదీ చీనాబ్ వంతెనను ప్రారంభించిన వెంటనే మాధవీ లతను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, చీనాబ్ వంతెన నిర్మాణంలో మాధవిలత, ఆమె బృందం చేసిన కృషికి దేశం మొత్తం గర్విస్తోందని అన్నారు. ప్రధాని సహా పలువురు ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్న మాధవీలత అనేక పురస్కారాలను అందుకున్నారు. మాధవీలత ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఆమెకు సహజంగానే, దేశం సెల్యూట్ చేస్తోంది

# లోకేష్ కు త్వరలో ప్రమోషన్.. హింట్ ఇచ్చిన చంద్రబాబు

నారా లోకేష్ కు ప్రమోషన్ ఖాయమా? పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారా? లేకుంటే ఏకంగా జాతీయ అధ్యక్ష పదవి ఇస్తారా? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో అదే చర్చ నడుస్తోంది. మహానాడు వేదికగా కీలక ప్రకటన ఉంటుందని పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. లోకేష్ కు ప్రమోషన్ కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు జిల్లాల నుంచి తీర్మానాలు చేసి పంపాయి. మహానాడు వేదికగా ప్రకటనే తరువాయి అన్నట్టు పరిస్థితి ఉండేది. అయితే మహానాడులో అటువంటి ప్రకటన రాలేదు. దీంతో పార్టీ శ్రేణులు తీవ్ర నిరాశలో మునిగిపోయాయి. అయితే ఇప్పుడు లోకేష్ భవిష్యత్తుపై ఆయన తండ్రి, సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నర్మగర్భంగా మాట్లాడారు.చంద్రబాబు ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. పార్టీలో ఏకాభిప్రాయ సాధనకు ప్రయత్నిస్తారు. పార్టీలో ఎటువంటి వ్యతిరేకత రాకుండా చూసుకుంటారు. లోకేష్ విషయంలో కూడా చంద్రబాబు ఆలోచన అదే. లోకేష్ విషయంలో పార్టీ శ్రేణుల నుంచి అభ్యంతరాలు ఉండేవి. ఆయన నాయకత్వం పై అప నమ్మకం ఎక్కువగా ఉండేది. కానీ వాటన్నింటినీ అధిగమించి తనను తాను ప్రూవ్ చేసుకున్నారు నారా లోకేష్. అయితే ఆ పరిస్థితిని అనుకూలంగా మార్చింది మాత్రం



చంద్రబాబు. తండ్రి నుంచి సహనం, మంచి లక్షణాలను అలవరచుకున్నారు నారా లోకేష్. మరోవైపు పార్టీ శ్రేణుల అభిమానాన్ని కూడా చూరగొంటున్నారు. పార్టీలో పదవితో సంబంధం లేకుండా.. టిడిపిని ఒంటి చేత్తో నడిపిస్తున్నారు నారా లోకేష్.మహానాడుల లోకేష్ కు పార్టీ బాధ్యతలు అప్పగించాలన్న డిమాండ్ పార్టీ శ్రేణుల నుంచి విపరీతంగా వినిపించింది. ఇప్పుడు కాకుంటే ఎప్పుడు అని ఎక్కువమంది సీనియర్లు కూడా తమ అభిప్రాయాన్ని బయటపెట్టారు. పార్టీలో విస్తృత చర్చ జరగాలని.. అందరి ఆమోదంతోనే లోకేష్ కు పార్టీ బాధ్యతలు అప్పగించాలన్నది చంద్రబాబు అభిప్రాయం. అందుకే మహానాడు వేదికగా ఆ ప్రకటనకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. కుటుంబం నుంచి కూడా ఎటువంటి అభ్యంతరాలు లేవు. లోకేష్ కు పోటీ కూడా లేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా లోకేష్ టీం తయారవుతోంది. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన యువ నేతలు లోకేష్ చుట్టూ ఇప్పుడు ఉన్నారు. అందుకే పార్టీ పగ్గాలు ముందుగా అప్పగించాలన్న డిమాండ్ వచ్చింది. అయితే పార్టీ శ్రేణులతో పాటు ప్రజల్లో బలమైన చర్చ నడిచింది. ఈ విషయంలో చంద్రబాబు వ్యూహం వర్కౌట్ అయినట్లు తెలుస్తోంది.

ఓ ఇంటర్వ్యూలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. లోకేష్ కు ముఖ్యమంత్రి పదవి అని ప్రశ్న రాగా చంద్రబాబు తనదైన రీతిలో స్పందించారు. అందుకు చాలా సమయం ఉందని మాట్లాడారు. నాయకుడిగా తన ముద్ర చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కష్టపడి పని చేస్తే తప్పకుండా అనుకున్నది సాధించగలరని కూడా అభిప్రాయపడ్డారు. పార్టీలో లోకేష్ పాత్రను గుర్తు చేసేలా చంద్రబాబు వ్యాఖ్యానాలు సాగాయి. ఈ విషయంలో నేరుగా స్పష్టత ఇవ్వకపోయినా.. కష్టపడి పని చేయడం ద్వారా భవిష్యత్తులో లోకేష్ అందరి ఆమోదంతో నాయకత్వ బాధ్యతలు తీసుకుంటాడని మాత్రం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆ దిశగా సంకేతాలు ఇచ్చారు.

# కలకలం రేపుతున్న ఉత్తరాంధ్ర సర్వే

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. ఈనెల 12 నాటికి ఏడాది పాలన పూర్తి కానుంది. గత ఏడాది అదే రోజు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు, మరో 24 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. పాలనా బాధ్యతలు తీసుకున్నారు. అయితే ఏడాది కాలంలో ప్రభుత్వం దూకుడు నిర్ణయాలు తీసుకుంది. అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసింది. ఈ నెలలో కీలకమైన రెండు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు సిద్ధపడింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాగానే కష్టపడుతున్నారు. రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. అయితే వారి విషయంలో ప్రజల నుంచి సానుకూలత వస్తోంది. కానీ ఎమ్మెల్యేల పనితీరుపై మాత్రం వ్యతిరేకత పెరుగుతోంది. ఈ విషయాన్ని పలు సర్వే సంస్థలు చెబుతున్నాయి. కూటమి ఎమ్మెల్యేలపై క్రమేపి వ్యతిరేకత పెరుగుతోందని హెచ్చరిస్తున్నాయి. వైసిపి హయాంలో కూటమికి అనుకూలంగా ఫలితాలు ఇచ్చిన రైజ్ సర్వే సంస్థ.. ఇప్పుడు కూటమికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని సర్వే వివరాలు వెల్లడించడం విశేషం. సదరు సర్వే ప్రతినిధి ప్రవీణ్ పుల్లట ప్రాంతాలవారీగా ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు ఇస్తున్నారు. తాజాగా ఉత్తరాంధ్రకు సంబంధించి సర్వే వివరాలను వెల్లడించారు. ఉత్తరాంధ్రలో 34 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు, ఉమ్మడి విజయనగరంలో 9, ఉమ్మడి విశాఖ జిల్లాలో 15 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో 34 అసెంబ్లీ స్థానాలకు గాను టిడిపి కూటమి 32 చోట్ల విజయం సాధించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండు చోట్ల మాత్రమే గెలుపొందింది. శ్రీకాకుళం తో పాటు విజయనగరంలో టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. పార్లమెంట్ స్థానాలను సైతం టిడిపి కూటమి గెలుచుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం అరకు పార్లమెంటు స్థానంతో సరిపెట్టుకుంది. అయితే ఇప్పుడు ఉత్తరాంధ్రలో టిడిపి కూటమి ఎమ్మెల్యేలపై ప్రజల్లో ఒక రకమైన అసంతృప్తి నెలకొని ఉందని రైజ్ సర్వే ఫలితాలు చెబుతున్నాయి. సగానికి పైగా ఎమ్మెల్యేలు వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని ప్రవీణ్ పుల్లట సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. దీంతో ఇది టిడిపి కూటమికి మింగుడు పడని అంశంగా మారింది. 32 మంది టిడిపి కూటమి ఎమ్మెల్యేలు 17 మంది పై అసంతృప్తి ఉందని తాజాగా ఈ సర్వే వెల్లడించింది. అయితే ఓ 9 మంది ఎమ్మెల్యేలపై మాత్రం తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు స్పష్టమైంది. ఏడాది పాలన సందర్భంగా ప్రవీణ్ పుల్లట ఈ సర్వే ఫలితాలను ద

వెల్లడించారు. నాలుగు ప్రాంతాల నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటున్న మొత్తం ఎమ్మెల్యేల జాబితా మీకోసం అంటూ ఆయన హింట్ ఇచ్చారు. త్వరలో మిగిలిన మూడు ప్రాంతాల లెక్కలను విడుదల చేసేందుకు తమ రైజ్ సంస్థ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దీంతో టీడీపీ కూటమి శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. గతంలో ఇదే సంస్థ కూటమికి అనుకూల ఫలితాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు.అయితే ఇటీవల వరుసగా వస్తున్న సర్వేలు చూస్తే ఎమ్మెల్యేలపై వ్యతిరేకత వుంటోంది. కానీ అదే సమయంలో ప్రభుత్వంపై కొంత సానుకూలత కనిపిస్తోంది. సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ చక్కగా పనిచేస్తున్నారని సర్వేల్లో తేలుతోంది. అయితే ప్రభుత్వ నిఘా వర్గాలు, అంతర్గత సర్వేలతోనే సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ పార్టీ ఎమ్మెల్యేలకు గట్టి హెచ్చరికలే పంపుతున్నారు. పనితీరు మార్చుకోవాలని సూచిస్తున్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు గట్టిగానే మాట్లాడారు. మొత్తానికైతే ఈ సర్వే ఫలితాలు కూటమికి మింగుడు పడడం లేదు

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# మళ్లీ అదే తప్పు

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం వస్తున్నారు. అది చూసి తనకు మళ్లీ అధికారం వస్తుందని నమ్ముతున్నారు. అందుకే కొంత నిర్లక్ష్యం జగన్ లో కనపడుతుంది. ఈసారి కూడా తన ఫేస్ ను చూసి మాత్రమే జనం ఓట్లు వేస్తారన్న నమ్మకంతోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. ఎందుకంటే నాయకులతో నిత్యం సమావేశాలు జరపడం, సమీక్షలు నిర్వహించుకోవడం వంటి వాటికి జగన్ నాడు- నేడు దూరమే. అంతా నావల్లనే జరగాలన్న ధోరణిలోనే ఇంకా జగన్ ఉన్నట్లు కనపడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా కార్యక్రమాలను చేపట్టడం ప్రతిపక్ష పార్టీకి అవసరం. ఎందుకంటే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది కూడా ప్రతిపక్షమే.

**అనేక కార్యక్రమాలకు పిలుపు నిచ్చినా...**

అయితే ఏడాది నుంచి అనేక కార్యక్రమాలకు వైసీపీ పిలుపు నిచ్చింది. కానీ జగన్ మాత్రం అందులో ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. అనేక కార్యక్రమాలు చేపట్టినా జగన్ వాటికి దూరంగా ఉండటం, తాను ఒక్క పిలుపు నిస్తే చాలు అన్న వైఖరి జగన్ లో స్పష్టంగా కనపడుతుంది. ఏడాది నుంచి జగన్ రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో బయటకు రావడం, అక్కడక్కడా పరామర్శలు, భరోసా యాత్రలు, వివాహాది శుభకార్యాలకు హాజరు కావడం మినహా జగన్ నేరుగా ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొనింది లేదు. అధికారంలోకి రానప్పుడు జగన్ దీక్షలు, ధర్నాలు స్వయంగా చేస్తూ జనానికి దగ్గరయ్యారు. కానీ మాజీ ముఖ్యమంత్రిగా ఆయన ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు.

**వెన్నుపోటు దినం జరిపినా...**

ఈ నెల 4వ తేదీన ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదంటూ వెన్నుపోటు దినం అని జగన్ ప్రకటించారు. అంతవరకూ బాగానే ఉంది. అది కూడా అందరూ నేతలు ఇందులో పాల్గొనాలని కోరారు. తాను మాత్రం బెంగళూరులో ఉన్నారు. ఇది క్యాడర్ లోనూ, ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళుతుందని నేతలు చెబుతున్నారు. అదే జగన్ ఏదో ఒక జిల్లాలో వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని ఉంటే కార్యక్రమానికి మంచి హైప్ వచ్చేదని, మీడియా అటెన్షన్ కూడా వచ్చేదని, జగన్ చేజేతులా ఈ అవకాశాలను తానే దూరం చేసుకుంటున్నారని సొంత పార్టీకి చెందిన సీనియర్ నేతలే వ్యాఖ్యానిస్తున్నారంటే జగన్ కు అర్థం కావడంలేదా?

జగన్ కూడా ఎన్నికలకు కొద్ది రోజులు ముందు మాత్రమే జనంలోకి రావాలని అనుకుంటున్నట్లుంది. అప్పటి వరకూ అడపా దడపా ఏవో కొన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లడమే మంచిదని భావిస్తున్నారు. నేతలు, క్యాడర్ ను ముందుగా రోడ్డు మీదకు తీసుకు వచ్చి వారిని యాక్టివ్ చేసిన తర్వాత మాత్రమే తాను రంగంలోకి దిగాలని భావిస్తున్నట్లుంది. తాను హాజరయిన కార్యక్రమం సూపర్ సక్సెస్ కావాలని, అది అధికారాన్ని మళ్లీ తెచ్చే పెట్టేలా ఉండాలన్న ఆలోచనతోనే ఆయన ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లుందని పార్టీకి చెందిన సీనియర్ నేతలే అంటున్నారు. అంటే ఒకవేళ గెలిస్తే క్రెడిట్ తన ఖాతాలో పడేలా జగన్ వ్యవహరిస్తున్నారని, అది మంచిది కాదని కొందరు వైసీపీ సానుభూతి పరులు కూడా సూచిస్తున్నారు. అధికారంలోకి రాకముందు ఉన్న పరిస్థితులను, నాడు చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకోవాలని కోరుతున్నారు.

# యుక్తవయసులోనే రక్తపోటు, మధుమేహం సమస్యలు

## అనారోగ్యకర ఆహారం, జీవనశైలి దుష్ఫలితాలు

## కొలన్ లేదా రెక్టమ్ కేన్సర్ ముప్పు



వయసు మీద పడుతుంటే అనారోగ్య సమస్యలు పలకరిస్తుండడం సహజం. కాల క్రమేణా కణాల నష్టం కారణంగా ఇవి తలెత్తుతాయి. అంటే, యుక్త వయసులో ఉన్న వారికి వ్యాధుల ముప్పు ఉండదని కాదు. అనారోగ్యకర జీవనశైలి కారణంగా కొన్ని రకాల వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం యువతీ యువకులకు సైతం ఉంటుంది.

**రక్తపోటు**

రక్తపోటు ఆరోగ్యవంతులైన వారిలో 120/80 ఉండాలి. అయితే, దీనిని మించి అధిక రక్తపోటుకు గురైతే మాత్రం అది గుండె ఆరోగ్యాన్ని, మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. గుండె పోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ ను ఎదుర్కోవాల్సి వస్తుంది. కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉంటే చిన్న వయసులోనే వారసుల్లో ఇవి కనిపించొచ్చు. ఇటీవలి కాలంలో మనం 40-50 ఏళ్ల మధ్యలో సెలబ్రిటీల మరణాలు చూస్తున్నాం. యువతీ యువకులు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోవడం కనిపిస్తోంది. గుండెకు సంబంధించి ఎక్కువ ముప్పు కలిగించే వాటిల్లో అధిక రక్తపోటు ఒకటి. అందుకే కనీసం మూడు లేదా ఐదు నెలలకు ఒకసారి బీపీ చెక్ చేయించుకోవాలి.

**టైప్ 2 మధుమేహం**

టైప్ 2 మధుమేహం రిస్క్ కూడా యువతీ యువకుల్లో పెరుగుతోంది. 14 నుంచి 25 ఏళ్ల వయసులోపు వారిలో ఈ కేసులు 20 శాతం పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. మధుమేహం బారిన పడిన వారు దీన్ని నియంత్రణలో పెట్టుకోకపోతే అది శరీరంలోని కీలక అవయవ వ్యవస్థను దెబ్బతీస్తుంది.

**ఆస్టియో పోరోసిస్**

చిన్న వయసులో ఎముకల సాంద్రత ఎక్కువగా ఉంటుంది. 35 ఏళ్లకు వచ్చిన తర్వాత ఎముకలు ఈ సాంద్రతను క్రమంగా కోల్పోతుంటాయి. ఆస్టియోపోరోసిస్ సమస్య బారిన పడిన వారిలో ఇది మరింత వేగంగా జరుగుతుంది. అంటే ఎముకలను బలహీన పరుస్తుంది. దీంతో ఫ్రాక్చర్ల ముప్పు పెరుగుతుంది. జారి పడిపోయినా, బ్యాలన్స్ తప్పినా ఫ్రాక్చర్ల బారిన పడుతుంటారు. సాధారణంగా 50 ఏళ్ల పైబడిన వారిలో ఈ రిస్క్ ఎక్కువ. కానీ నేటి జీవనశైలితో 30, 40 ఏళ్లల్లోనూ దీని బారిన పడుతున్నారు.

**బవెల్ కేన్సర్**

**దీన్నే పేగు కేన్సర్ అని కూడా అంటారు. చిన్న పేగు, పెద్ద పేగు, పురీష నాళం (రెక్టమ్)లో ఎక్కడైనా ఇది రావచ్చు. దీనికి కచ్చితమైన కారణాలను ఇప్పటికీ గుర్తించలేదు. కాకపోతే అతిగా మద్యం సేవించే వారు, ఫైబర్ లేని ఆహారం తీసుకునే వారికి రిస్క్ ఎక్కువని పలు అధ్యయనాల్లో గుర్తించారు. ఎక్కువగా యుక్తవయసులో వారు దీని బారిన పడుతున్నారు. 1950ల్లో పుట్టిన వారితో పోలిస్తే 1990ల్లో పుట్టిన వారికి దీని రిస్క్ రెట్టింపు ఉంటుందట.**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, రోజువారీ వ్యాయామం చేస్తూ నిశ్చలమైన జీవనశైలికి దూరంగా ఉండాలి. ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించాలి. పీచు పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మద్యపానం, సిగరెట్లకు స్వస్తి చెప్పాలి. ఏడాదికోసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.



**35 శాతం మందికి బీపీ**

**ఐసీఎంఆర్ నివేదిక వెల్లడి**

**కొంత మెరుగ్గా తెలుగు రాష్ట్రాల పరిస్థితి**

# దేశ జనాభాలో 11 శాతం మందికి మధుమేహం

దేశంలో మధుమేహ బాధితుల సంఖ్య వేగంగా పెరిగిపోతోందని, బీపీ బాధితులు కూడా ఎక్కువేనని ఇండియాస్ మెటబాలిక్ హెల్త్ రిపోర్ట్ (ఐసీఎంఆర్) వెల్లడించింది. జనాభాలో 11 శాతం మందికి మధుమేహం ఉందని పేర్కొంది. మరో 15 శాతం మంది ప్రీడయాబెటిక్ స్టేజిలో ఉన్నారని తెలిపింది. బీపీతో బాధపడుతున్న వారి సంఖ్య తక్కువేం కాదని, మొత్తంగా 35.5 శాతం మంది రక్తపోటు బాధితులేనని వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయని తెలిపింది. ఈ పరిశోధనా ఫలితాలను లాన్సెట్ జర్నల్ కూడా ప్రచురించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసాంక్రమిక వ్యాధుల భారాన్ని అంచనా వేయడానికి ఈ అధ్యయనం చేపట్టినట్లు ఐసీఎంఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు. ఇందులో భాగంగా 1,13,043 మంది నుంచి నమూనాలు సేకరించి, విశ్లేషించామని వివరించారు. ఈ నివేదిక ప్రకారం.. మధుమేహం, బీపీ బాధితుల విషయంలో తెలుగు రాష్ట్రాల పరిస్థితి కొంతవరకు మెరుగ్గానే ఉందని చెప్పారు. మధుమేహ బాధితులు ఎక్కువగా గోవా, పుదుచ్చేరి, కేరళ, చండీగఢ్, ఢిల్లీలలో ఉన్నారని, ఈ జాబితాలో తెలంగాణ 17వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో నిలిచాయని తెలిపారు. తెలంగాణలో 9.9 శాతం, ఏపీలో 9.5 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారని చెప్పారు.

# కాజల్ కెరీర్ ముగిసినట్లేనా?



నేహా మాలిక్ కేన్స్ 2025 రెడ్ కార్పెట్ వస్త్రధారణ

హీరోయిన్ గా కాజల్ అగర్వాల్ సినిమా రిలీజ్ అయి రెండేళ్లు అవుతుంది. నటసింహ బాలకృష్ణ హీరోగా నటించిన 'భగవంత్ కేసరి'లో బాలయ్యకు జోడీగా నటించింది. ఆ సినిమా మంచి విజయం సాధించింది. కానీ ఆ తర్వాత కాజల్ హీరోయిన్ గా కనిపించింది లేదు. రజనీకాంత్ నటించిన 'ఇండియన్ 2'లో నటించింది. కానీ అనూహ్యంగా ఆ పాత్రను 'ఇండియన్ 3' కి మళ్లించారు. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో తెలియదు? ఈ సినిమాపై ఎలాంటి అంచనాలు కూడా లేవు. బాలీవుడ్ లో 'సికిందర్' కాజల్ పాత్ర పేరుకే పరిమితమైంది. పాన్ ఇండియా చిత్రం 'కన్నప్ప'లో గెస్ట్ రోల్ పోషిస్తుంది.




'ది ఇండియా స్టోరీ' అనే హిందీ చిత్రం చేస్తోంది. దీంతో పాటు 'రామయణ్' లోనూ ఓ కీలక పాత్ర పోషిస్తుంది. హీరోయిన్ గా పరిచయమై కాజల్ ఇప్పుడు అతిధి పాత్రలకు.. సెకెండ్ లీడ్ కు పరిమి తమవుతుంది. దీంతో కాజల్ కెరీర్ ముగిసినట్లేనా? అన్న ప్రచారం నెట్టింట మొదలైంది. అమ్మడికి ఇక హీరోయిన్ అవకాశాలు దాదాపు దూరమైనట్లే అంటున్నారు. తెలుగులో సీనియర్ హీరోలతో కూడా ఇప్పటికే పనిచేసింది. మళ్లీ వాళ్ల సరసన ఎంపిక చేయడం కూడా కష్టమే. లేదంటే? త్రిషలా బండి లాగించేది. కానీ ఇప్పుడున్న పోటీలో త్రిష లా ఛాన్సులందుకోవడం మాత్రం కాజల్ కి కష్టమనే మాట వినిపిస్తుంది.

టాలీవుడ్ లో ఇప్పుడు సౌత్ భామలదే హవా. ముంబై, ఢిల్లీ మోడల్స్ కంటే నేచురల్ పెర్ఫార్మర్లకే టాలీవుడ్ ప్రాధాన్యత ఇస్తుంది. ఐదేళ్లగా చెన్నై, కర్నాటక, కేరళ నుంచి ఎక్కువగా హీరోయిన్లు దిగుమతి అవుతు న్నారు. ఉత్తరాది రాష్ట్రాల నుంచి చాలా తక్కువ మందిని తీసుకుంటున్నారు. ఈ క్రమంలో కాజల్ కి అవకాశాలు మరింత జఠిలంగా మారతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



నభా నటేష్ అందం, స్టైల్ మరియు మనోజ్ఞతను కొల్లగొట్టింది

## ఆఖరి అవకాశం.. డిస్కషన్ పాయింట్ అయ్యిందిగా..?



హీరోయిన్ గా ఛాన్స్ రావడం ఎలాగోలా వస్తుంది కానీ అలా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకుని స్టార్ గా ఎదగడం అన్నది మాత్రం అంత ఈజీ థింగ్ కాదు. ప్రతి శుక్రవారం పదుల కొద్దీ సినిమాలు రిలీజ్ అవుతాయి కానీ ఆడియన్స్ కి రీచ్ అయ్యే కథానాయికలు మాత్రం చాలా తక్కువ మంది ఉంటారు. అలాంటి వాళ్ల లిస్ట్ లో ప్లేస్ దక్కించుకోవాలని ప్రతి హీరోయిన్ ట్రై చేస్తుంది. ఐతే ఇదే చివరి అవకాశం అనుకున్న వారికి కాస్త పాజిటివ్ వైబ్ వస్తే తిరిగి జోష్ వచ్చేస్తుంది.

ప్రస్తుతం రొమాంటిక్ బ్యూటీ కెతిక శర్మ అలాంటి జోష్ లోనే ఉంది. ఆకాష్ పూరీతో చేసిన రొమాంటిక్ తో తెలుగు తెరకు పరిచయమైన కెతిక శర్మ అప్పటి నుంచి వరుస సినిమాలు చేస్తుంది కానీ ఆమె క్రేజ్ దక్కించుకోలేకపోయింది. ఈమధ్యనే నితిన్ రాబిన్ హుడ్ లో అది దా సర్ ప్రైజ్ సాంగ్ తో అలరించింది కానీ సినిమా ఫ్లాప్ అవ్వడంతో ఆమెను పట్టించుకోలేదు.ఐతే ఫైనల్ గా శ్రీవిష్ణుతో సింగిల్ సినిమా చేసి సక్సెస్ అందుకుంది కెతిక శర్మ. నిజం చెప్పాలంటే అమ్మడి ఖాతాలో స్ట్రైట్ హిట్ అంటే ఈ సినిమానే. అందుకే సింగిల్ సక్సెస్ ని అమ్మడు చాలా ఎంజాయ్ చేస్తుంది. అంతేకాదు కెరీర్ లో ఆఖరి అవకాశం అనుకున్న సింగిల్ తో సక్సెస్ కొట్టడంతో అమ్మడికి మరికొన్ని అవకాశాలు వచ్చేలా ఉన్నాయి. గీతా ఆర్ట్స్ లో సినిమా హిట్ కొట్టింది కాబట్టి ఆ బ్యానర్ లో చేసే సినిమాలకు ఆమెను పరిగణలోకి తీసుకుంటారని చెప్పొచ్చు.

ఏది ఏమైనా కెతిక శర్మకు ఇన్నాళ్లకు ఒక సక్సెస్ వచ్చింది. ఇదే ఊపుతో అమ్మడు వరుస సినిమాలు చేసి మరిన్ని హిట్లు అందుకోవాలని తెలుగు ఆడియన్స్ కోరుతున్నారు. కెతిక లాంటి భామకి సరైన హిట్లు పడితే కచ్చితంగా అమ్మడు మరింత రెచ్చిపోయే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు. సింగిల్ తో కెరీర్ లో మళ్లీ కొత్త ఉత్సాహాన్ని ఏర్పరచుకున్న కెతిక ఇదే ఫాం కొనసాగించాలని ఆశిద్దాం. మరి రాబోతున్న సినిమాలు అమ్మడికి ఎలాంటి ఫలితాన్ని అందిస్తాయన్నది చూడాలి. హిట్టు పడింది కాబట్టి కథల విషయంలో కాస్త జాగ్రత్త వహిస్తే కెతిక కొన్నాళ్లు టాలీవుడ్ లో మంచి అవకాశాలు అందుకునే వీలుంటుందని చెప్పొచ్చు.